



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 157 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 16 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## గిరిజనుల్లో పేదరికాన్ని
# రూపుమాపుతాం



**ఉండవల్లి, విశ్వంవాయిస్ న్యూస్**

సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**సంత్ సేవాలాల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తాం**

నేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై మిగతా 2

- గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం
- గిరిజన చట్టాలను కాపాడతాం
- రాజకీయ అవకాశాలు కల్పించి ఆర్థికంగా పైకి తెచ్చింది టీడీపీనే
- సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా చేసి అధికారాలు ఇచ్చాం
- సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం
- ఆయన అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయి
- సీఎం చంద్రబాబు నాయుడు
- సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సీఎం

# అన్నింటికీ ఒక్కటే జవాబు

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఉప ముఖ్యమంత్రి పవన్



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వంలో విభేదాలు ఉన్నాయని అందులోని పార్టీల మధ్య తెలియని అంతరం ఉందని అనేక రకాలైన పుకారులు ఇటీవల కాలంలో షికారు చేశాయి. వాటికి బలం చేకూర్చేలా వరసగా ఈ నెల 6న జరిగిన మంత్రివర్గ సమావేశానికి అలాగే మంత్రులు కార్యదర్శులతో జరిగిన ఉన్నత స్థాయి మీటింగ్ కి పవన్ గైర్ హాజరు అయ్యారు. ఇంకేముంది టీడీపీ జనసేన పార్టీల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దానికి తగినట్లుగా చంద్రబాబు ఫోన్ చేసినా పవన్ రిసీఫ్ చేసుకోలేదని మరో ప్రచారం సాగింది. ఇంకేముంది పవన్ కూటమి నుంచి బయటకు వస్తారని ఆయన సొంత రాజకీయం మొదలెడతారని దీని వెనక కూడా కొందరు సూత్రధారులు ఉన్నారని కూడా ప్రచారం చేశారు. సోషల్ మీడియాలో అయితే ఇటీవల కాలంలో దీని మీదనే తెగ వైరల్ చేశారు. అయితే అవన్నీ తప్పు అని జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రుజువు చేశారు. ఆయన నాలుగు రోజుల పాటు దక్షిణ భారత దేశ యాత్రలను చేపట్టారు. తాను ఎన్నో ఏళ్ళ క్రితం మొక్కుకున్నాను అని వాటిని ఇపుడు తీర్చుకుంటున్నాను అని ఆయన ఈ సందర్భంగా మీడియాకు చెప్పారు. ఇక బుధవారం నుంచి మొదలెట్టిన పవన్ ఆధ్యాత్మిక యాత్ర శనివారంతో ముగియడంతో ఆయన అటు నుంచి అటే విజయవాడకు వచ్చారు. ఆయన డైరెక్ట్‌గా విజయవాడలో మ్యూజిక్ కన్సర్ట్ మిగతా 2

## దశాబ్దం క్రితం బాబు చెప్పిన మాట..
# తాజాగా షా నోట!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కొన్నిసార్లు కొందరు రాజకీయ పార్టీల అధినేతల నోటి నుంచి మాటలు విన్నప్పుడు కాస్తంత కొత్తగా ఉంటాయి. కొందరు కామెడీ చేసుకుంటారు. మరికొందరు ఈ మాటలేంది మహాప్రభూ అనుకుంటారు. ఇంకొందరు మాత్రం.. సదరు రాజకీయ అధినేత నోటి నుంచి వచ్చిన మాటల్ని తొందరపడి కామెంట్ చేయొద్దని.. ఆచితూచి అన్నట్లుగా వ్యవహరించాలన్న మాటను చెబుతుంటారు. ఈ కోవలోకే వస్తారు ఏపీ ముఖ్యమంత్రి.. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మిగతా 2

## మహాకుంభమేళాలో
# మరో అగ్ని ప్రమాదం!



**ప్రయాగ్‌రాజ్ :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మరోసారి అగ్ని ప్రమాదం సంభవించింది. మహాకుంభమేళాలోని సెక్టార్ 18, 19ల మధ్య ఉన్న అనేక శిబిరాలు మంటల్లో చిక్కుకున్నాయి. సమాచారం అందిన వెంటనే అనేక అగ్నిమాపక వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడం ప్రారంభించాయి. ప్రమాద మిగతా 2

## కూటమి ఉచిత బస్సు
# జిల్లాలకే పరిమితమా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు పథకం అమలు చేయాలని చూస్తోంది అని ప్రచారం సాగుతోంది. ఎన్నికల వేళ కూటమి పెద్దలు దీని మీద ఒక హామీ ఇచ్చారు. ఇది కూడా కూటమి ఎన్నికల్లో గెలవడానికి ఒక కారణం అని చెబుతూంటారు. ఉచిత బస్సు పథకం మహిళల కోసం అన్నది ఎంతో పాపులర్ అయింది. అప్పటికే తెలంగాణలో కర్ణాటకలో ఈ హామీ ఇచ్చి అక్కడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దాంతో దీనిని తెలుగుదేశం కూటమి తమ ఎన్నికల అజెండాలో పెట్టింది. ఇదిలా ఉంటే ఏపీలో బ్రహ్మాండమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం ఇప్పటిదాకా ఈ పథకం గురించి ఆలోచన చేయలేదు అన్న విమర్శలు ఉన్నాయి. ఈ నెల 12తో ఎనిమిది నెలల పాలన పూర్తి చేసుకుంది కూటమి ప్రభుత్వం. కానీ ఉచిత బస్సు ఎపుడు అన్నది మిగతా 2


## విద్యార్థులకు లంచ్‌తో పాటు హెల్మెట్ ఇచ్చే బాధ్యత తల్లిదండ్రులదే



3

## ఐదేళ్లు రెడ్ బుక్
# అమలులోనే..

### మంత్రి లోకేశ్ సీరియస్ వార్నింగ్



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ నేతలకు మంత్రి నారా లోకేశ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. గత ప్రభుత్వంలో అరాచకంగా వ్యవహరించిన అధికారులు, నేతలపై రెడ్ బుక్ ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. తన పాదయాత్రలో 90 బహిరంగ సభల్లో రెడ్ బుక్ కోసం చెప్పానని.. ఆ ప్రకారమే చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టుపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. విశాఖ పర్యటన ముగించుకుని మిగతా 2

## షర్మిల-సునీతల
# 'మెసేజ్'ల యుద్ధం..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. అంతా అనుకున్నట్టే జరగాలని రూల్ ఏమీ ఉండదు. కాబట్టి.. ఎన్నికల కు ముందు ఇచ్చిన హామీలు.. చేసిన కామెంట్లు అన్నీ.. ఎన్నికల తర్వాత కూడా కొనసాగుతాయని చెప్ప లేం. ఈ విషయమే ఇప్పుడు వైఎస్ కుటుంబంలోని ఆడపడుచుల మధ్య వివాదానికి దారితీసినట్టు తెలుస్తోంది. తన తండ్రి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యపై డాక్టర్ నర్రెడ్డి సునీత పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. 2019 ప్రథమార్థంలో జరిగిన ఈ దారుణ హత్యపై సునీత కుటుంబం న్యాయ పోరాటం చేస్తోంది. అయితే.. సొంత సోదరుడు.. జగన్ అధికారంలోకి వచ్చాక ఈ కేసులో నిజానిజాలు వెలుగు చూస్తాయని.. దోషులను గుర్తిస్తారని ఆమె ఆశలు పెట్టుకున్నా.. కారణాలు ఏవైనా అది జరగలేదు. ఇవే.. 2024 ఎన్నికల మిగతా 2


## వంశీనే కాదు..
# త్వరలో మరో నలుగురు అరెస్టు

### బుద్దా వెంకన్న సంచలన కామెంట్స్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న సంచలన కామెంట్స్ చేశారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని అరెస్టు నేపథ్యంలో మరికొందరిని అరెస్టు చేస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో రెచ్చిపోయిన నేతలు అందరినీ అరెస్టు చేస్తామని బుద్దా వెల్లడించారు. వంశీ అరెస్టు నెక్ట్స్ ఎవరు అన్న? ప్రశ్నలు ఉదయిస్తున్న సమయంలో బుద్దా కామెంట్స్ పొలిటికల్ గా హీట్ పెంచుతున్నాయి. ప్రతిపక్ష వైసీపీలో కీలక నేతలను టార్గెట్ చేసినట్లు టీడీపీ ప్రకటనలు ఉంటున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంలో నోటి దురుసుతో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న మాజీ ఎమ్మెల్యే వంశీ అనూహ్యంగా అరెస్టు అయ్యారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయనపై ఆరోపణలు ఉండగా, ఆ కేసులో బాధితుడిని కిడ్నాప్ చేశారని అభియోగాలతో తాజాగా కేసు నమోదు చేసి వంశీని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దీంతో వంశీ తర్వాత ఎవరు? అన్న ప్రశ్న తలెత్తింది. గత ఏడాది జూన్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వరుస అరెస్టులు జరుగుతున్నాయి. అంతకుముందు ఐదేళ్లలో నమోదైన కేసులపై మిగతా 2

## సాయిరెడ్డిలో
# సడన్ ఛేంజ్ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

వైసీపీ మాజీ నేత వి.విజయసాయిరెడ్డి భయపడ్డారా? రాజకీయాల్లో ఉంటూ భయమనే మాటకు తన జీవితంలో చోటు లేదని చెప్పుకున్న ఆయన రాజకీయ సన్యాసం స్వీకరించిన తర్వాత వెనకడుగు వేస్తున్నారా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ఒక్కోసారి పరిస్థితులకు తగ్గట్టుగా నడుచుకోవాల్సి వస్తుందని సాయిరెడ్డి తీరు చెబుతోంది. భీమిలి బీచ్ కు అనుకుని తన కుమార్తె కొనుగోలు చేసిన భూముల్లో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాల్సిందిగా ఆయన ప్రభుత్వానికి లేఖ రాయడం ఆసక్తికరంగా మారింది. గతంలో ఆ భూముల్లో నిర్మాణాలకు ఎలాంటి దరఖాస్తు చేయని విజయసాయిరెడ్డి ఇప్పుడు తన వైఖరి మార్చుకోవడం వెనుక జరిగిన పరిణామాలు చర్చనీయాంశమవుతున్నాయి. వైసీపీలో ఉండగా, విజయసాయిరెడ్డిపై ఎన్నో విమర్శలు వచ్చాయి. పార్టీ మిగతా 2

# మార్చిలో పొలిటికల్ హీట్ ?

### వైసీపీ వర్సెస్ జనసేన



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో మార్చిలో పొలిటికల్ హీట్ తప్పదా అన్న చర్చ సాగుతోంది. మార్చి నెల అంటేనే వేసవి కాలానికి ఆరంభం. ఎండలు ఒక వైపు మండుతూ ఉంటాయి. అదే సమయంలో రాజకీయం కూడా వేడెక్కితే ఇక విశేషాలకు లోటు ఉండదనే అంటున్నారు. ఇంతకీ మ్యాటర్ ఏంటి అంటే మార్చి నెలలో వైసీపీ జనసేన రెండు పార్టీలూ పుట్టాయి. వైసీపీని జగన్ 2011 మార్చి 12న ప్రారంభించారు. 2025 నాటికి ఆ పార్టీ పద్నాలుగేళ్ళను పూర్తి చేసుకుని 15వ ఏట అడుగు పెడుతోంది. ఇదిలా ఉంటే వైసీపీని ఏర్పాటు చేసినపుడు ఒక భావోద్వేగపూరిత వాతావరణం ఉండేది. వైఎస్సార్ మిగతా 2

## వంశీ కేసులో
# పట్టుబిగిస్తున్న పోలీసులు

### వంశీ ఇరుక్కున్నట్లేనా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి పోలీసులు ఉచ్చు బిగిస్తున్నారు. కిడ్నాప్ కేసులో అరెస్టు అయిన వంశీకి వ్యతిరేకంగా కీలక ఆధారాలు సేకరించేందుకు ఏపీ పోలీసులు హైదరాబాద్ వెళ్లారు. అక్కడ వంశీ నివాసంలో తెలంగాణ పోలీసుల సహకారంతో సోదాలు నిర్వహిస్తున్నారు. సీసీ కెమెరా విజువల్స్ సేకరించిన పోలీసులు.. వంశీ మొబైల్ కోసం గాలిస్తున్నారు. హైదరాబాద్‌లో వంశీ అరెస్టు తర్వాత ఆయన మొబైల్ ఫోన్ కనిపించడం లేదు. ఆ ఫోన్ లో కీలక ఆధారాలు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## చిత్తశుద్ధి చూపాలి

ఏజెన్సీకి రక్షణ కవచమైన 1/70 చట్ట పరిరక్షణ కోసం ఆదివాసీ ప్రజానీకం ఉద్యమించిన తీరు శ్లాఘనీయం. ఆదివాసీ అఖిలపక్ష రాజకీయ, ప్రజాసంఘాలు రెండురోజుల మన్యం బంద్‌కు పిలుపునిస్తే ఉద్యమ తీవ్రతతో 24 గంటలు గడవకముందే ముఖ్యమంత్రి స్పందించి ఆ చట్టాన్ని కొనసాగిస్తామంటూ హామీ ఇవ్వాల్సి వచ్చింది. దీంతో రెండవరోజు బంద్‌ను విరమిస్తున్నట్లు ఆందోళనకారులు ప్రకటించారు. ఇంతటి పోరాటపటిమ చూపిన ప్రజానీకానికి, వారిని నడిపించిన వివిధ ప్రజాసంఘాలకు, పక్షాలకు అభినందనలు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని గిరిజన ప్రజానీకం కొనసాగించాల్సి వుంటుంది. మన్యం బంద్‌కు పార్టీ అభిమానాలకు అతీతంగా గిరిజనం కదిలారు. విద్యార్థులు, యువత రోడ్లమీదకు వచ్చారు. సామాన్య ప్రజానీకం కూడా ఎక్కడికక్కడ బంద్‌లో భాగస్వామ్యమైంది. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు, హోటళ్లు, దుకాణాలను స్వచ్ఛందంగా మూసి వేశారు. వాహనాలు నిలిచిపోయాయి. నిరసనలు, బైఠాయింపులతో ఏజెన్సీ ప్రాంతం మారుమ్రోగింది. తమ మనుగడకు మూలమైన వివిధ ఏజెన్సీ చట్టాల అమలు, పరిరక్షణ విషయంలో గిరిజన ప్రజానీకంలో నెలకొన్న ఆందోళనే బంద్ పిలుపునకు ఇంత స్థాయిలో స్పందన రావడానికి కారణం. ఈ వాస్తవాన్ని విస్మరించి ఎవరో తప్పుడు ప్రచారం చేసి, అపోహలు సృష్టిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొనడం విడ్డూరంగా ఉంది. కొద్ది రోజుల క్రితం కార్పొరేట్లకు ఏజెన్సీని అప్పచెప్పడానికి వీలుగా 1/70 చట్టాన్ని సవరించాలంటూ రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు గిరిజనులు ఆగ్రహంతో రోడ్డెక్కడానికి తక్షణ కారణం. స్పీకర్ వ్యాఖ్యలపై చర్చలు, నిరసనలు జరుగుతున్న సమయంలో కిమ్మనకుండా ఊరుకోవడం, బంద్ పిలుపు తరువాత కూడా అణచివేత చర్యలకు, ముందస్తు అరెస్ట్‌లకు దిగడం పట్ల సర్కారు ఆత్మశోధన చేసుకోవాలి. నిజానికి దేశ వ్యాప్తంగా అటవీ ప్రాంతాలపై కార్పొరేట్ల కన్ను ఇప్పటిది కాదు. మైనింగ్ కోసమో, టూరిజం పేరుతోనో పచ్చటి అడవులను కబళించడానికి ఎప్పటినుండో ఆ శక్తులు పావులు కదుపుతున్నాయి. వామపక్షాల పోరాటంతో రూపొందిన అటవీ హక్కుల చట్టంతో పాటు ఏజెన్సీ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ యాక్టు (1/70), అటవీ సంరక్షణ చట్టం, పంచాయతీ రాజ్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ యాక్టు (పెసా) వంటివి వారి ప్రయత్నాలకు అడ్డుగా ఉన్నాయి. కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వీటిని నీరుగార్చి, అటవీ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రక్రియను ప్రారంభించింది. మోడీ ప్రభుత్వం చేపడుతున్న ఈ గిరిజన వ్యతిరేక కార్యక్రమాలను టిడిపి ఏనాడూ ఖండించకపోగా, ఇటీవల అటవీ సంరక్షణ చట్టానికి ప్రతిపాదించిన సవరణలను పార్లమెంటులో బలపరిచింది. టిడిపి కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విజన్ 2047 డాక్యుమెంటుతో పాటు అనుబంధ పాలసీల్లోనూ కార్పొరేట్లకు భూ పందేరమే కీలకం కావడం, ఏజెన్సీ ప్రాంతానికి అందులో పెద్ద పీట వేయడం గమనార్హం. ఈ పాలసీలు విడుదలైన తరువాతే అయ్యన్నపాత్రుడు వంటి నేతలు ఏదో ఒక సాకుతో గిరిజనుల హక్కులపై దాడికి తెగబడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం అదానీ సంస్థలకు, తాజాగా రాష్ట్ర మంత్రివర్గం నవయుగ వంటి సంస్థలకు ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వడం కూడా గిరిజనులకు, అటవీ భూములకు పొంచి ఉన్న ముప్పునకు నిదర్శనం. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలే గిరిజనుల్లో భయాందోళనలకు, ఆగ్రహానికి కారణమవుతున్నాయి. ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా అడవిబిడ్డల్లో నెలకొన్న భయాందోళనలను పూర్తిగా తొలగించాలి. త్వరలో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీ వేదికగా 1/70తో సహ ఇతర అటవీ చట్టాల పట్ల ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి విస్పష్టంగా ప్రకటించాలి. ఈ ప్రాంతంలో జరిగే ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాలను 100 శాతం గిరిజనులకే రిజర్వ్ చేస్తూ జిఓ నెంబర్ 3ని పునరుద్ధరించాలి. ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సిని నిర్వహించాలి. గిరిజనుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వికాసానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం ద్వారా చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం

పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తండాలో భీమ నాయక్, ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించినా ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్మునికి కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. బ్రిటీష్ వారు, అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచలేదు. ప్రజల కోసం అనేక ఉద్యోమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్య పరిచారు. పేదలకు సేవ చేయడం, సామాన్యుడిగా జీవించడం నేర్పించారు.

**గిరిజన చట్టాలను కాపాడతాం** : సేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. ఎన్టీఆర్ పేదలకు ముఖ్యంగా గిరిజనులకు సేవ చేసి చూపించారు. ఆయన స్ఫూర్తితో కొండప్రాంతాల్లో ఉండే గిరిజనులతో పాటు, మైదానంలో ఉండే యానాదులు, బంజారాలు, చెంచులకు సంక్షేమం అందిస్తున్నాము. గిరిజన చట్టాలను కాపాడతాం. గిరిజన, మైదాన ప్రాంతాల్లో జీరో ప్రావర్టీ ప్రణాళిక పెట్టుకున్నాం. పేదలు ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తాము. ఉగాది నుంచి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పబ్లిక్–ప్రైవేట్–పీపుల్స్–పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలనకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. ప్రజలే మనకు ఆస్తి. దృఢ సంకల్పం, దూరదృష్టితో పనిచేసిన దైవ సమానుడైన సేవాలాల్ ఆశయాలను నెరవేర్చుతాం. వెల్త్, హెల్త్, హ్యాపీ మా నినాదం. ఈ మూడు సిద్ధాంతాల ఆధారంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపొందించాము. దాని కోసం 24 గంటలూ పనిచేస్తాం. సమాజంలో ప్రతి పేదవారికి అండగా పనిచేస్తాం. శ్రీ సేవాలాల్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలుచేసి గిరిజనులను అన్నివిధాలా పైకి తీసుకొస్తాం. సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న గిరిజన తండాల్లో అగ్రవర్ణాల వారే పెత్తనం చేసేవారు. దీంతో ఆ తాండాలను పంచాయతీలుగా మార్చాం. ఆర్థికంగా అండగా నిలిచాం. గిరిజనులను ఎమ్మెల్యేలు, మంత్రులను చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్ కు చెందిన చందూలాల్ ను మొదటిసారిగా మంత్రిని చేశాం. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## అన్నింటికీ ఒక్కటే జవాబు

నిర్వహించే ప్రాంగణానికే చేరుకున్నారు. తలసేమియా బాధితులకు సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యుఫోరియా పేరుతో ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కి చాలా రోజుల క్రితమే ముఖ్య అతిధులుగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఇదిలా ఉండగా పవన్ ఈ కార్యక్రమానికి వస్తారా అన్న చర్చ కూడా సాగింది. అయితే పవన్ తన ఆధ్యాత్మిక యాత్రలో వేసుకున్న సాంప్రదాయ వస్త్రాలతోనే నేరుగా ఈ కార్యక్రమానికి రావడం విశేషం. ఆయన ఈ రకంగా హాజరు కావడం ఎంతటి నిబద్ధతతో ఉన్నారో తెలియచేసేందుకు ఒక ఉదాహరణ అని అంటున్నారు. ఇక పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన సతీమణి నారా భువనేశ్వరి మంత్రి లోకేష్ సాదరంగా రిసీవ్ చేసుకున్నారు. అనంతరం బాబుతో కలసి పవన్ ఈ కార్యక్రమానికి తిలకించడం విశేషం. ఇదిలా ఉంటే గత నెల 26న జరిగిన విజయవాడలోని రాజ్ ఎట్ హోం పేరుతో గవర్నర్ ఇచ్చిన తేనీటి విందుకు బాబు పవన్ కలసి హాజరయ్యారు. అది జరిగిన తరువాత మళ్ళీ బహిరంగంగా ఇన్నాళ్ళకు ఇద్దరూ పక్క పక్కన కలసి కూర్చోవడం ఇదే కావడంతో అంతా ఆసక్తిని ప్రదర్శించారు. మరో వైపు చూస్తే కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని పవన్ ఈ విధంగా చాటి చెప్పినట్లు అయింది. ఆయన తన రాకతో అన్ని ప్రశ్నలకూ ఒకే జవాబు ఇచ్చారని అంటున్నారు. పవన్ విషయంలో ఎవరైనా ఈ విధంగా ఆలోచిస్తే వారు పప్పులో కాలు వేస్తారు అనడానికి ఆయన తాజా హాజరే ఒక నిదర్శనం అని అంటున్నారు. పవన్ ని ఎవరూ రొటీన్ రెగ్యులర్ పొలిటీషియన్ గా చూసి విశ్లేషించకూడదని అంటారు. ఆయన చాలా మెచ్యూర్డ్ గా ఆలోచిస్తారు అన్నది పదేళ్ళ జనసేన ప్రస్థానం లో రుజువు అయింది అని గుర్తు చేసేవారూ ఉన్నారు. రాష్ట్రం పట్ల దేశం పట్ల నిండైన అభిమానం ఉన్న పవన్ రాజకీయాల కంటే అతీతంగా ఆలోచిస్తారు అని అంటారు. అంతే కాదు ఆయన విషయంలో ఎపుడు ఈ తరహా వార్తలు రాసినా అవి తప్పే అవుతాయని అంటున్నారు. మొత్తానికి ఒక అందమైన సాయంత్రం వీకెండ్ లో ఆహ్లాదకరమైన వాతావరణంలో సంగీత భరితమైన ఒక కార్యక్రమంలో కూటమి పెద్దలుగా చంద్రబాబు పవన్ హాజరు కావడం, కలసి కూర్చుని ఆస్వాదించడం మాత్రం అందరినీ ఆనందభరితులను చేసింది అని అంటున్నారు. ఈ దెబ్బతో కూటమిలో విభేదాలు అన్న వార్తలు టీ కప్పులో తుఫాను మాదిరిగా కొట్టుకుని పోయాయని అంటున్నారు.

## తాజాగా షా నోట!

ఆయన నోటి నుంచి వచ్చే కొన్ని మాటల్ని చాలామంది కామెడీ చేస్తుంటారు. కాలక్రమంలోఆయన చెప్పిన మాటలు వాస్తవాలుగా మారుతుంటాయి. దశాబ్దం క్రితం.. మరికాస్త వివరంగా చెప్పలంటే దాదాపు పదకొండేళ్ల క్రితం ఏపీకి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన చంద్రబాబు.. ఒలింపిక్స్ కలను చెబుతూ ఉండేవారు. భారత లో ఒలింపిక్స్ పోటీలు జరుగుతాయని.. వాటికి ఏపీ కూడా వేదికగా మారుతుందన్న మాటలు చెప్పినప్పుడు.. ఆయన మాటల్ని కామెడీ కామెడీ చేసుకున్న పరిస్థితి. కట్ చేస్తే.. ఇటీవల కాలంలో ఒలింపిక్స్ పోటీల నిర్వహణకు భారత్ రేసులోకి రావటమే కాదు.. తన ఆసక్తిని ఇప్పటికే అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘానికి లేఖ రూపంలో తెలియజేయటమే కాదు.. దానికి తగ్గట్లు తెర వెనుక ప్రయత్నాలను షురూ చేసినట్లుగా చెబుతున్నారు. ఈ వాదనకు బలం చేకూరేలా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నోటి నుంచి ఒలింపిక్స్ కు భారత్ సిద్ధంగా ఉందని.. 2036 పోటీల్ని నిర్వహించాలన్న ఆసక్తిని వ్యక్తం చేయటం ఆసక్తికరంగా మారింది. శుక్రవారం 38వ జాతీయ క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. క్రీడల్లో భారత్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని.. 2036 ఒలింపిక్స్ కు అతిథ్యం ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. 2014లో ప్రధానిగా నరేంధర మోడీ బాద్యతలు స్వీకరించినప్పుడు క్రీడల బడ్జెట్ రూ.800 కోట్లు కాగా.. ఇప్పుడు రూ.3800 కోట్లకు చేరుకునన విషయాన్ని వెల్లడించారు. ఇక.. ఈ విశ్వక్రీడల్ని 2036లో భారత్ లో నిర్వహించాలని భావిస్తున్న కేంద్రం.. అందుకు వేదికగా అహ్మదాబాద్ లో చేపట్టాలన్న ఆలోచనలో ఉననట్లు చెబుతున్నారు. ముఖ్యవేదిక అహ్మదాబాద్ గా ఉన్నప్పటికి.. దేశంలోని వివిధ రాష్ట్రాల్లోనూ ఈ పోటీల్ని నిర్వహిస్తారని చెబుతున్నారు. అయితే.. ఒలింపిక్స్ క్రీడా గ్రామంగా మాత్రం అహ్మదాబాద్ మారనున్నట్లుగా చెబుతున్నారు. ఒలింపిక్స్ నిర్వహణకు సమగ్ర ప్రణాళికను త్వరలోనే ఐసీసీకి సమర్పిస్తారని తెలుస్తోంది. 2028 ఒలింపిక్స్ ను లాస్ ఏంజిలెస్.. ఆ తర్వాత 2032 ఒలింపిక్స్ కు బ్రిస్బేన్ అతిథ్యమివ్వనున్న విషయం తెలిసిందే.

## మరో అగ్ని ప్రమాదం!

సమయంలో శిబిరాలు ఖాళీగా ఉండడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఇదిలా ఉండగా.. అగ్నిప్రమాదాల గల కారణాలు ఇంకా తెలియరాలేదు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు చాలా అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఫిబ్రవరి 13న కూడా సెక్టార్ 18లోని హరిశ్చంద్ర మార్గ్ సమీపంలోని ఖాళీ గుడిసెల్లో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను అదుపు చేశారు. దీనికి ముందు ఫిబ్రవరి 9(ఆదివారం) రాత్రి మహా కుంభమేళా ప్రాంతంలోని ఆరైల్ వైపు ఉన్న సెక్టార్ 23లో మంటలు చెలరేగగా.. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. గ్యాస్ సిలిండర్ పేలడమే అగ్నిప్రమాదానికి కారణమని తెలిసింది. మహారాజా భోగ్ అనే హెూటల్ లో మంటలు చెలరేగడంతో అనేక శిబిరాలు దగ్ధమైనట్లు తెలిసింది. ఫిబ్రవరి 7న మహాకుంభమేళా ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగినట్లు తెలిసింది. సెక్టార్ 18లోని శంకరాచార్య మార్గ్ లోని ఒక శిబిరంలో మంటలు చెలరేగగా.. ఈ ఘటనలో చాలా టెంట్లు కాలి బూడిదయ్యాయి. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక దళం వేగంగా స్పందించి, పెద్ద ప్రమాదం జరగకముందే మంటలను అదుపు చేసింది. జనవరి 30న మహాకుంభ్ లోని సెక్టార్–22లో అనేక శిబిరాలు మంటలకు ఆహుతయ్యాయి. ఈ అగ్నిప్రమాదంలో 15 టెంట్లు కాలి బూడిదయ్యాయి. జనవరి 19న సెక్టార్ 19లో మరో అగ్ని ప్రమాదం జరిగింది. ఒక శిబిరంలో ఉంచిన ఎండుగడ్డి మంటల్లో చిక్కుకుంది. ఈ ఘటనలో దాదాపు 18 శిబిరాలు కాలి బూడిదయ్యాయి. అయితే అగ్నిమాపక దళం సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేయడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.మౌని అమావాస్య సందర్భంగా గతన నెల 29న కుంభమేళాలో తొక్కిసలాటలో 30 మంది మృతి చెందిన తెలిసిందే. ఈ ఘటనలో సుమారు 60 మంది గాయపడ్డారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలకే పరిమితమా

ఇంకా ఒక క్లారిటీ అయితే లేదని వైసీపీ సహా విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. మొదట దసరా అన్నారు, ఆ తరువాత సంక్రాంతి అన్నారు. అసలు అమలు చేస్తున్నారా లేదా అన్న విమర్శలు అయితే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా కీలక నిర్ణయం తీసుకుంటోంది అని అంటున్నారు. ఈ పథకానికి ఉగాది నుంచి అమలు చేయడానికి కృత నిశ్చయంతో ఉందని చెబుతున్నారు. అయితే ఈ పథకం కోసం ప్రభుత్వం అనేక అధ్యయనాలు చేసింది. కర్ణాటక తమిళనాడుకు అధికారుల బృందాన్ని పంపించింది. అలాగే మంత్రుల బృందాన్ని కూడా పంపించింది. ఆ నివేదికలు దగ్గర పెట్టుకుని పూర్తి స్థాయి కసరత్తు చేసింది. ఇక ఎవరికీ ఇబ్బంది లేకుండా అదే సమయంలో ఆర్టీసీకి నష్టాలు రాకుండా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయాలని చూస్తోంది అని అంటున్నారు. పొరుగు రాష్ట్రాలలో ఈ పథకం ద్వారా ఆయా రాష్ట్రాల సరిహద్దుల దాకా ఉచితంగా నడుపుతున్నారు. దాని వల్ల ఆర్టీసీ నష్టాలలోకి వెళ్తోందని అని అధ్యయనాలు చెబుతున్నాయి. దాంతో ఈ పథకాన్ని ఏపీ ప్రభుత్వం అమలు చేస్తూనే హద్దులను నిర్ణయించింది అని అంటున్నారు. ఈ పథకం ద్వారా మహిళకు జిల్లాలోనే ఉచితంగా ప్రయాణించేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నారు అని అంటున్నారు. అంటే ఏ జిల్లా వారు ఆ జిల్లాలోనే ప్రయాణం చేయగలుగుతారు అన్న మాట. వారు పక్క జిల్లాకు వెళ్ళాలి అంటే మాత్రం కచ్చితంగా టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇక జిల్లా పరిధిలో ప్రయాణించేందుకు కూడా అవసరం అయిన అదనంపు బస్సులను కొనుగోలు చేయడం అదనపు సిబ్బందిని నియమించడం వంటి దాని మీద ప్రభుత్వం కసరత్తు చేస్తోంది అని అంటున్నారు. దీని వల్ల ఉచిత బస్సులు నడిపినా మిగిలిన ప్రయాణీకులకు ఇబ్బంది రాకుండా చూడాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది అని అంటున్నారు. అంతే కాదు ఆర్టీసీ సిబ్బంది మీద పని భారం లేకుండా అదనపు సిబ్బందిని వేసుకోవాలని ఆలోచిస్తున్నారు.

## త్వరలో మరో నలుగురు అరెస్టు

తాజాగా చర్యలు తీసుకుంటోంది. వివిధ కేసులను ఎదుర్కొంటున్న నేతల్లో చాలా మందిపై అరెస్టు కత్తి వేలాడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మాజీ ఎంపీ నందిగాం సురేశ్, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు అవ్వగా, మాజీ మంత్రి కొడాలి నాని, పేర్ని నాని వంటి వారిపై కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా రాయలసీమకు చెందిన సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తనయుడు, ఎంపీ మిథున్ రెడ్డితో పాటు టీటీడీ లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడారనే ఆరోపణలపై ఒకరిద్దరు వైసీపీ నేతలను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బుద్దా వెంకన్న చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ అవుతున్నాయి. వంశీనే కాదు కొడాలి నాని, పేర్ని నాని, వెలంపల్లి శ్రీనివాసరావు, అంబటి రాంబాబు సైతం అరెస్టు చేస్తామంటూ బుద్దా వెంకన్న వెల్లడించారు. కొడాలిపై నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరైంది. పేర్ని నాని కూడా బియ్యం అక్రమ తరలింపు కేసులో ముందస్తు బెయిల్ కి దరఖాస్తు చేసుకున్నారు. ఇక ప్రస్తుతానికి వెలంపల్లి, అంబటిపై ఎలాంటి తీవ్రమైన కేసులు లేవు. ఇప్పుడు బుద్దా వెంకన్న కామెంట్స్ తో వారిపైనా ఏదైనా కేసు నమోదు చేస్తారా? అనేది చర్చనీయాంశమవుతోంది.

## ఐదేళ్లు రెడ్ బుక్ అమలులోనే..

విజయవాడ వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీ కార్యాలయంలో ఆపరేటర్ గా పనిచేసిన సత్యవర్ధన్ ను బెదిరించి కేసు ఉపసంహరించుకునేలా చేసినందుకు వంశీని అరెస్టు చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా తమ ఐదేళ్ల పాలనలో రెడ్ బుక్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు రెచ్చిపోయారని లోకేశ్ మండిపడ్డారు. ఇష్టమొచ్చినట్లు వ్యవహరించి ప్రజలు, ప్రతిపక్ష నేతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ధ్వజమెత్తారు. 2019–24 మధ్య ఆంధ్రప్రదేశ్లో ఎలాంటి పాలన జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రతిపక్ష నేతలు, ప్రజా నాయకులు వెళితే వారిని ఇబ్బందులకు గురిచేసి వేధించారని ఆగ్రహించారు. గత ప్రభుత్వంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని సైతం బయటకు రానివ్వకుండా ఇంటి గేట్లను తాళ్లతో కట్టారని ఆరోపించారు. మంగళగిరి, గన్నవరం పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని గుర్తు చేశారు. ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టేవారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లోకేశ్ తాజా వ్యాఖ్యలు రాష్ట్రంలో చర్చనీయాంశమయ్యాయి. ఇప్పటికే రాష్ట్రంలో రెడ్ బుక్ అమలు అవుతోందని వైసీపీ ఆరోపిస్తోంది. రెడ్ బుక్ పేరిట వైసీపీ నేతలు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శలు చేస్తోంది. ఇలా ఆ పార్టీ ఎన్ని విమర్శలు చేస్తున్నా.. ప్రభుత్వం మాత్రం వైసీపీ నేతలపై నమోదయ్యే కేసుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తోంది. గత ప్రభుత్వంలో ఆరోపణలు ఎదుర్కొన్న పలువురు నేతలపై వరుసగా కేసులు నమోదు చేస్తోంది. దీంతో వైసీపీ నేతల్లో చాలా మంది కోర్టులు, పోలీసు స్టేషన్ల చుట్టూనే తిరిగే పరిస్థితులు నెలకొన్నాయి. ఇక గత ప్రభుత్వంలో నోటి దురుసుతో వ్యవహరించిన వల్లభనేని వంశీని అరెస్టు చేయడం టీడీపీ నేతలకు పెద్ద సవాల్ గా మారింది. ఇప్పుడు ఆ టార్గెట్ రీచ్ కావడంతో నెక్ట్స్ ఎవరన్న చర్చ జరుగుతోంది. మంత్రి లోకేశ్ కామెంట్స్ తో అరెస్టు కొనసాగుతాయని మరోమారు స్పష్టం చేసినట్లైందని అంటున్నారు.

## 'మెసేజ్'ల యుద్ధం.. !

సమయం లో సునీత, వైఎస్ కుటుంబంలోని మరోఆడపడుచు, జగన్ సోదరి,కాంగ్రెస్‌పీసీసీ చీఫ్ షర్మిలకు ఆయుధాలుగా మారాయి. వివేకా హత్యతోపాటు.. జగన్ సదరు నిందితులను కాపాడుతున్నారంటూ.. అక్కా చెల్లెళ్లు ఇద్దరూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేశారు. మొత్తానికి ఎక్కడికక్కడ సెంటిమెంటును సృష్టించి వైసీపీ ఓటమికి కారణంగా కూడా మారారు. అయితే.. సర్కారు మారింది. ఎనిమిది నెలలు కూడా గడిచింది. కానీ వివేకా దారుణ ఘటనలో ఎవరినైతే.. వారు నిందితులుగా చూపించారో.. సదరు నాయకుడిని అరెస్టు చేయించలేక పోతున్నారు. పైగా.. ఈ కేసు విష యంలో ప్రభుత్వాన్ని కూడా ముందుకు వడివడిగా నడిపించే విషయంపై విఫలమవుతున్నారు. దీనికి కారణాలు ఏమైనా కూడా.. సునీతలో మాత్రంఅసహనం పెరుగుతోంది. ఇప్పటికే రెండు సార్లు హెూం మంత్రి అనితను కలుసుకున్న సునీత.. కేసు విచారణను వేగం చేయాలని అభ్యర్థించారు. అయినా.. కేసు ముందుకు సాగడం లేదు. ఈ విషయంలో గతంలో జోరుగా ప్రచారం చేసి న.. షర్మిల.. తర్వాత సైలెంట్ అయ్యారు. ఎనిమిది నెలలుగా వివేకా పేరును కూడా ఆమె ప్రస్తావించడం లేదు. జగన్‌పై తరచుగా విమర్శలు చేస్తున్న షర్మిల.. వివేకా కేసుపై మాత్రం నోరెత్తడం లేదు. ఈ నేపథ్యంలోనే సునీత–షర్మిల మధ్య గ్యాప్ పెరుగుతున్నట్టు తెలుస్తోంది. రెండు రోజులుగా ఇద్దరి మధ్య మెసేజ్‌ల యుద్ధం కూడా జరుగుతోందని.. కడపలో ప్రచారం జరుగుతోంది. "ఇలా చేశావేంటి అక్కా!" అని సునీత ప్రశ్నిస్తోందని.. దీనికి షర్మిల మౌనంగా ఉన్నారని అంటున్నారు. ఏదేమైనా.. వివేకా కేసు విషయంలో అక్కా చెల్లెళ్ల మధ్య తొలిసారి విభేదాలు తెరమీదికి వచ్చినట్టు తెలుస్తోంది.

## మార్చిలో పొలిటికల్ హీట్ ?

కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసింది అన్న భావనతో పాటు కొత్త నాయకుడిగా జగన్ ఏపీకి అవసరం అన్న భావనతో ఏర్పాటు అయింది వైసీపీ. వైసీపీ ఏర్పాటు జరుగుతూనే అదే ఏడాది మే నెలలో జరిగిన కడప ఎంపీ సీటు అలాగే పులివెందుల అసెంబ్లీ సీటుని బంపర్ మెజారిటీతో గెలుచుకుంది. ఇక 2014లో కూడా బలమైన ప్రతిపక్షంగా ఆవిర్భవించింది. 2019లో 151 సీట్లతో అధికారం దక్కించుకుంది. కానీ 2024లో మాత్రం వైసీపీ కేవలం 11 సీట్లను సాధించింది. దారుణమైన ఓటమిని మూటకట్టుంది. ఈ నేపథ్యంలో వైసీపీ నుంచి పునాది నుంచే నాయకులు అంతా పార్టీని వీడిపోతున్నారు. ఈ క్రమంలో పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. వైసీపీ ఓటమి నుంచి ఇంకా కోలుకోలేదు. పార్టీలో ఉత్తేజం ఉత్సాహం అయితే రావడం లేదు దాంతో మార్చి 12న పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను ఈసారి నిర్వహించాలని వైసీపీ సూత్రప్రాయంగా నిర్ణయించినట్లుగా చెబుతున్నారు. ఏపీ అంతా ఈ ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించడం ద్వారా పార్టీకి కొత్త ఉత్సాహం తీసుకుని రావాలని చూస్తున్నారు. అదే విధంగా వైసీపీని ముందు ముందు ఎలా నడిపించాలన్న దాని మీద కూడా జగన్ పార్టీకి దిశా నిర్దేశం చేస్తారు అని అంటున్నారు. రాజకీయంగా సంచనల నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. మార్చి 12 నాటికి టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు పూర్తి అవుతుంది. దాంతో ఏప్రిల్ నుంచి జనంలోకి జగన్ వెళ్ళడానికి డేట్ ని కూడా ప్రకటిస్తారని అంటున్నారు ఉగాది పండుగ తరువాత నుంచి జనంలోకి జగన్ వెళ్తారని ఇప్పటికే పార్టీ వర్గాలు చెబుతునారు. దాంతో పాటుగా మరిన్ని కీలక నిర్ణయాలను పార్టీ తీసుకుంటుంది అని చెబుతున్నారు. ఇక జనసేన చూస్తే ఆ పార్టీ 2014 మార్చి 14న ఏర్పాటు అయింది. అంటే 2025 నాటికి 11 ఏళ్ళు పూర్తి చేసుకుని 12వ ఏటకు ఆ పార్టీ అడుగుపెడుతుంది అన్న మాట. దాంతో పాటు జనసేన కష్టాలు కడగండ్లు అన్నీ దాటుకుని ప్రస్తుతం అధికారంలోకి వచ్చింది. ఈసారి జనసేనకు ఒక ప్రత్యేకత ఉంది. అధికారంలో ఉంటూ పార్టీ ప్లీనరీని నిర్వహించుకోవడం. దాని కోసం పవన్ సొంత నియోజకవర్గం పిఠాపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 12 నుంచి 14 వరకూ మూడు రోజుల పాటు సాగే ఈ ప్లీనరీ జనసేన రాజకీయ గమనాన్ని భవిష్యత్తు ప్రణాళికను నిర్ణయిస్తుంది అని అంటున్నారు. పవన్ నుంచి సంచలన ప్రకటనలు ఆశించవచ్చు అని చెబుతున్నారు.

## పట్టుబిగిస్తున్న పోలీసులు

వంశీని కస్టడీకి తీసుకోవాలని పోలీసులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. గన్నవరం నియోజకవర్గంలో వంశీ అండ్ గ్యాంగ్ పై ఆరోపణలు, వచ్చిన ఫిర్యాదులు ఇలా చాలా అంశాలపై ఆయన నుంచి సమాధానాలు రాబట్టాలని ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో ఆయనకు వ్యతిరేకంగా బలమైన సాక్ష్యాలను సంపాదించాలని పోలీసులు పట్టుదలగా ఉన్నారు. ఇక ప్రస్తుత టెక్నాలజీ సమయంలో ఐటీ సర్వేలైన్స్ నుంచి ఎవరూ తప్పించుకోలేరని పోలీసులు భావిస్తున్నారు. దీంతో వంశీ ఇంటిలో ససీ కెమెరా పుటేజీ కీలకమని చెబుతున్నారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఫిర్యాదుదారు సత్యవర్థన్ ను వంశీ తన ఇంట్లోనే కలిసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. అనుచరుల ద్వారా సత్యవర్థన్ ను పిలిపించి, ఆ తర్వాత అతడిని విశాఖకు తరలించారని పోలీసులు అనుమానిస్తున్నారు. సీసీ కెమెరా పుటేజ్, వంశీ మొబైల్ పరిశీలిస్తే మొత్తం వ్యవహారం ఎలా నడిచిందో తెలుస్తోందని పోలీసులు అంటున్నారు. ఇందుకోసమే విజయవాడ నుంచి ప్రత్యేకంగా ఓ ఇన్ స్పెక్టర్, ఎస్ఐ, మరికొందరు కానిస్టేబుల్స్ వంశీ ఇంటికి చేరుకున్నారు. వంశీ అరెస్టు కావడం, ఆయన భార్య విజయవాడలో ఉండటంతో రాయదుర్గం పోలీసులకు సమాచారమిచ్చి, రెవెన్యూ అధికారుల సమక్షంలో వంశీ ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్నారు. కాగా, గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు, ఆ కేసు నుంచి తప్పించుకోడానికి కిడ్నాప్ జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫిర్యాదుదారు సత్యవర్థన్ ను అపహరించి కేసు వాపసు తీసుకోవాలని బెదిరించడం వల్ల ఆయన మేజిస్ట్రేట్ ముందు 161 సెక్షన్ కింద వాంగ్మూలం ఇచ్చినట్లు బాధితుడి సోదరుడు ఫిర్యాదు చేశాడు. ఈ కేసులో వంశీని అరెస్టుచేసిన పోలీసులు కిడ్నాప్ నకు సహకరించిన మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇదే సమయంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితులను కూడా అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కేసులో మొత్తం 94 మంది నిందితులు ఉండగా, ఇప్పటివరకు 40 మందిని అరెస్టు చేశారు. వంశీ ఈ కేసులో 71వ నిందితుడు కాగా, ముందస్తు బెయిల్ పొందారు. అదేవిధంగా మరికొందరు నిందితులకు కూడా ముందస్తు బెయిల్ మంజూరైంది. కానీ, ఇంకొందరు వంశీ అనుచరులు పోలీసుల నుంచి తప్పించుకుని అండర్ గ్రౌండులో ఉన్నారు. మొత్తానికి వంశీకి అన్నివైపులా ఉచ్చు బిగించేలా పోలీసులు చర్యలు తీసుకోవడం ఆయన మద్దతుదారుల్లో టెన్షన్ పుట్టిస్తోంది.

## సాయిరెడ్డిలో సడన్ ఛేంజ్ !

ఉత్తరాంధ్ర ఇన్ చార్జిగా పనిచేసిన సాయిరెడ్డి విశాఖలో విలువైన భూములు కబ్జా చేశారని ఆరోపణలు ఎదుర్కొన్నారు. అదే సమయంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకు న్నారని, ఆయన కుమార్తె పేరుతో కొన్న స్థలం చుట్టూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా, అక్రమంగా ప్రహరి నిర్మించారని, వాటర్ బాడీల్లో మార్పులు తెచ్చేలా నిర్మాణాలు చేశారని ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి. హైకోర్టులో కేసులు కూడా దాఖలయ్యాయి. కోర్టు ఆదేశాల మేరకు ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అయితే వైసీపీలో ఉండగా, ఈ భూములపై మొండిగా వ్యవహరించిన సాయిరెడ్డి.. తాజాగా నిర్మాణాలకు అనుమతులు కోరుతూ దరఖాస్తు చేసుకోవడం విశేషంగా చెబుతున్నారు. సాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి కొనుగోలు చేసిన స్థలంలో అక్రమ నిర్మాణాలపై జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ హైకోర్టులో కేసు వేయడం, ఆ ఆక్రమణలు తొలగించాలని ఈ నెల 5న హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకుంది. ఆక్రమణల తొలగింపుపై వారం రోజుల్లో కోర్టుకు నివేదిక సమర్పించాలని ఆదేశించడంతోపాటు నిజాయితీ గల అధికారులతో కమిటీ వేసి పర్యవేక్షించాలని ఆదేశించింది. దీంతో ఐదుగురు ఉన్నతాధికారులతో ఏర్పాటైన కమిటీ విశాఖ–భీమిలి సాగర తీరంలో సర్వే చేసింది. ఎక్కడెక్కడ ఆక్రమణలు ఉన్నాయో గుర్తించి, వాటి తొలగింపునకు చర్యలు తీసుకుంటోంది. దీంతో సాయిరెడ్డి దిగివచ్చినట్లు చెబుతున్నారు. సాగర తీరంలో నిర్మాణాలపై హైకోర్టు ఆగ్రహంగా ఉండటంతో తన కుమార్తె కొనుగోలు చేసిన భీమిలి, నేరేళ్ల వలస ప్రాంతాల్లోని భూముల్లో ప్రహరి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాల్సిందిగా తాజాగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ వ్యవహారం కోర్టులో ఉండటంతో అధికారులు చాలా కొర్రీలు వేసి దరఖాస్తును తిరస్కరించినట్లు చెబుతున్నారు.





## బిజెపిలో మండల కమిటీలు చాలా కీలకం

### రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి బిజెపి 9వ మండలానికి అధ్యక్షురాలుగా ఎర్ర నాగదేవికి భాధ్యతలు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతీయ జనతా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సంఘటన నిర్మాణంలో భాగంగా మండల కమిటీలు యొక్క పూర్తి చెయ్యాలని జిల్లా పార్టీలకు సూచించడం జరిగింది. ఆ కార్యక్రమంలో భాగంగా ఇవాళ రాజమండ్రి నగరంలో 9వ మండలానికి మండల అధ్యక్షురాలు ఎర్ర నాగదేవి అధ్యక్షతన మండల కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాజీ కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి మాట్లాడుతూ మండలంలో జాతీయ పార్టీ రాష్ట్ర పార్టీ సూచనలని ప్రజల వద్దకు తీసుకెళ్లాలంటే మండల కమిటీలు ఎంతో కీలకమని ఈ నూతన కమిటీ ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమాలని అర్హులైన లబ్ధిదారులకు చేకూర్చడానికి అలాగే పార్టీ నిర్మాణానికి ఈ కమిటీ దోహదం పడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీచర్ల కన్వీనర్ బాబ్జి మాస్టర్, ధార్మిక సెల్ కో- కన్వీనర్ చాగంటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది

### నూతన కమిటీ సమర్థవంతంగా పనిచేయాలి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానంద



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండల బీజేపీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు అధ్యక్షత న మండల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, నియోజకవర్గ పరిశీలకులు చీకురుమిల్లి శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ అయినవేల్లి సత్తిబాబు పాల్గొన్నారు. ముందుగా మండల నాయకులు అభిప్రాయం తో నూతన మండల కమిటీని కూర్పు చేసి అందరూ ఆమోదించిన అనంతరం మండల అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు కమిటీ ని ప్రకటించారు. మండల ఉపాధ్యక్షులుగా ఇళ్ల పల్లంశెట్టి,సబ్బవరపు సత్యనారాయణ,పాలూరి వెంకటలక్ష్మి, కోటిపల్లి సుబ్బలక్ష్మి, కేసవరపు సత్యనారాయణ,దొడ్డిపట్ల శ్రీనివాస్‌ని ప్రకటించారు, మండల ప్రధాన కార్యదర్శి గా బల్ల మూలాస్వామి(రాజు), సూరవరపు సాయి ప్రకాష్‌లను, మండల కార్యదర్శిలుగా వల్లపుశెట్టి కిరణ్, నాగ సత్యమణి, ఈరంకి సుందర రామయ్య, అల్లపల్లి సత్యనారాయణ, కశిరెడ్డి ఝాన్సీ, నల్లా వరప్రసాద్, మండల కోశాధికారిగా గ్రంధి నాగేశ్వరరావు(నవీన్) లను ప్రకటించారు. అనంతరం సత్యానందం మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పార్టీ ని బలోపేతం చేసే బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉంది అని పార్టీ బలోపేతం నికి మండల నూతన కమిటీ సమర్థవంతంగా పని చేయాలి అని సత్యానందం అన్నారు. పార్టీ పిలుపు ఇచ్చే ప్రతీ కార్యక్రమం బూత్ అధ్యక్షుడు అధ్యక్షత న ప్రతి బూత్ లో చేయాలి అని సత్యానందం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యదర్శి గొల కోటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, భమిడి పాటి లక్ష్మీనారాయణ, అన్య సత్యనారాయణ, అవసరాల దివ్య, పెన్నాడ నారాయణ రావు, టి.ఆంజనేయులు, దావీదు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు లంచ్‌తో పాటు హెల్మెట్ ఇచ్చే

# బాధ్యత తల్లిదండ్రులదే







హెల్మెట్ ధరించి క్షేమంగా వెళ్ళి రండి అని చెప్పే ముందు బాధ్యతగా తల్లే హెల్మెట్ ఇవ్వాలి

18 నిండిన ప్రతి విద్యార్థికి లైసెన్సు తప్పనిసరిగా ఉండాలి

అబాధ్యత కాలేజీ ప్రిన్సిపాల్ వహించాలి

రాబోయే రోజులలో లైసెన్సు లేని విద్యార్థులకు నో అడ్మిషన్స్ అనే రోజులు వస్తాయ్

చట్టాలు కఠినంగా మారబోతున్నాయి

ఎక్కువగా యువతే రోడ్ ప్రమాదాలు బారిన పడుతున్నారు

మరణించిన యువత తల్లితండ్రులు బాధను చూస్తే గుండెలు పిండేస్తున్నాయి

పోలీస్ ఉన్నత అధికారులు ఆవేదన

**రామచంద్రపురం విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో స్థానిక విఎస్ఎం కళాశాలలో ఘనంగా 36 వ రహదారి భద్రత మాసోత్సవలు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అయితే ఈ 36 వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ డి శ్రీనివాసరావు,మోటర్ వెహికిల్ ఇనస్పెక్టర్ లక్ష్మీ శ్రీదేవీ మరియు రామచంద్రపురం డివిజన్ డిఎస్పి బి. రఘువీర్,ఎస్ఐ నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ కె.బాలాజీ,శ్రీ చైతన్య డ్రైవింగ్ స్కూల్ డైరెక్టర్ కెఎం మోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉదేశించి డిటిఓ శ్రీనివాసు మాట్లాడుతూ దేశంలోనే 97 శాతం రహదారి ప్రమాదాలకు మానవ తప్పిదాల వల్ల జరుగుతున్నాయని అన్నారు. దానిని నివారించాలి అంతే ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా వాహనదారులుతప్పనిసరిగా హెల్మెట్ అనేది లైఫ్ లో ఒక అలవాటు చేసుకోవాలని అన్నారు. వాహనాలు వేగంగా నడపరాదని, వేగం వలన ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించారు. ఒకొక్క సందర్భాలులో రోడ్ ప్రమాదాలు జరిగిన తీరు చూస్తే గుండెలు పిండేసే సంఘటనలు అనేకవి వున్నాయి అని,డ్యూటీలో ఉంటూ ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు యువత యొక్క కుటుంబం బాధ వరించలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. అతి ముఖ్యంగా ఒక పోలీస్ ఆఫిసర్ గా కాకుండా ఒక తండ్రి స్థానంలో ఉండి విద్యార్థులను హెచ్చరిస్తూ భవిష్యత్తు బాగుండాలి అంటే బండి వేగంగా నడపరాదని అయన అన్నారు. అలానే డిఎస్పి రఘువీర్ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదన్నారు. అలా నడిపిన యెడల వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అతి వేగం ప్రమాదమని చెప్తూ అనేక ప్రమాదాలు జరిగిన వీడియోలు విద్యార్థులకు ప్రొజెక్టర్ పై చూపిస్తూ విద్యార్థులను ఆలోచింపజేసే విధంగా అయన వివరించారు. అయితే పోలీస్ సిబ్బంది ఎంతవరకు ప్రజలలో చైతన్యం వచ్చేలా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినా గాని ప్రజలు రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు పాటించడం లేదు అని అందుకు చాలా బాధ పడుతున్నాను అని అన్నారు. అతి ముఖ్యంగా విద్యార్థులు బండి నడిపేటప్పుడు మీకోసం ఒక కుటుంబం ఉందని మరచిపోకూడని ఎందుకు ఎంతో మెలుకువగా,నిబద్ధతో డ్రైవ్ చేయాలనీ అన్నారు. విరుతో పాటు ఎస్సై నాగేశ్వరరావు ఎంవిఐ లక్ష్మీ శ్రీదేవి లు విద్యార్థులను ఉదేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత మీదే ఆధారిపడివుంది అని,అలాంటిది మధ్యలోనే తనువు చాలించి కుటుంబానికి తీరనిలోటుగా ఉంటే ఆలాంటి కుటుంబం ఎంత మానసిక బాధ పడతారో అనేక సందర్భాలుగా చూస్తూనే వున్నాము. అందుకే ఈ రోడ్ భద్రతా వారోత్యవాలు సందర్భంగా యువతను ఆలోచింపజేసేలా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,అందులో మేము ముఖ్య ఆదితిలుగా పాల్గొన్ని మీకు రోడ్ సేఫ్టీ విషయంలో అనేక జాగ్రత్తలు చెప్పడం చాలా సంతోషంగా ఉంటుందని ఇరువురు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు విఎస్ఎం కాలేజీ ప్రిన్సిపాల్ కు విద్యార్థుల బాధ్యతగా ప్రతి రోజు 10 డ్రైవింగ్ లైసెన్సు ఆన్లైన్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలా 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థులు అందరూ డ్రైవింగ్ లైసెన్సు పొందేలా చేయాలనీ అందుకు మా వంతు సహాయ సహకారాలు వుంటాయని అన్నారు. అయితే ఈ ఆన్లైన్ కార్యక్రమం ఒక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. అలానే అధికారులు ప్రసంగంలో భాగంగా విద్యార్థులకు లంచ్ బాక్స్ తో పాటు హెల్మెట్ కూడా పేరెంట్స్ ఇచ్చే బాధ్యత తల్లిదే అని అన్నారు. ఎందుకు అంతే ప్రతి తల్లి కూడా విద్యార్థి చదువుకు వెళ్లే సమయంలో అనేక ఏర్పాట్లు చేస్తుందని,ఉదయం టిఫిన్ తో పాటు లంచ్ బాక్స్ ఇచ్చే సమయంలో మరచిపోకుండా లైఫ్ లో ఒక అలవాటుగా చేసుకోవాలని తల్లిలు అందరిని కోరారు. తల్లి తండ్రులు ఎన్నో ఆశలతో పిల్లలు భవిష్యత్తు కోరుకుంటూ ఉంటారని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకునే బాధ్యత వాళ్లేదే అని అన్నారు. ప్రమాదకరమైన డ్రగ్స్ కు అలవాటు పడకుండా యువత వుండాలని, ఒక వేల అలాంటి వాటిలో పోలీస్ సిబ్బందికి చిక్కిన యెడల లైఫ్ నాశనం అవుతుందని హెచ్చరించారు. కాబట్టి విద్యార్థి దశలో ఆవేశంగా కాకుండా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఏదయినా మీకోసమే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మీరందరు చాలా శ్రద్ధగా పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని పలువురు అధికారులు అభినందనలు తెలిపారు.

## దొంగనోట్ల చలామణి ముఠా అరెస్టు

### మొత్తం నకిలీ కరెన్సీ సీజ్ చేసి, ఐదుగురు ముద్దాయిలను అరెస్టు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం లో దొంగ నోట్ల ముఠా అరెస్టు చేశామని ఈ కేసు సంభందించిన పూర్తి వివరాలు క్రైమ్ నెంబర్. 34/2025 యు /ఎస్ 177, 178, 179, 180, 3018(4) రెడ్ విత్ 3(5) బి ఎన్ ఎస్ బిక్కవోలు పోలీస్ స్టేషన్, అనపర్తి సర్కిల్, ఈస్ట్ జోన్ కేసు నమోదు చేయడం జరిగింది. బిక్కవోలు గ్రామం మండలం చెందిన పల్లి రాంబాబు బిక్కవోలు పోలీస్ స్టేషన్ పిర్యాదు మేరకు
ముద్దాయిల వివరములు.
1) చిట్టూరి హరిబాబు, 2) శీలం కేదారేశ్వర పరిపూర్ణ శ్రీనివాస్, 3) చీకట్ల ఏడుకొండలు, 4)ధోనేపూడి మధు,5) కర్రి మణికుమార్. కేసు వివరాలు లోకి వెళ్తే ది 01.02.2025 వ తేదీన ఫిర్యాది వద్దకు ముద్దాయి ఎ 1 హరిబాబు తన వ్యాను పాడైపోయిందని రిపేరు చేయాలని చెప్పగా, పిర్యాది మరియు అతని స్నేహితుడు మెకానిక్ అయిన ఆకుల పవన కలిసి ముద్దాయి హరిబాబు యొక్క వ్యాన్ ను గ్యారేజ్ దగ్గరికి తీసుకుని వెళ్ళగా,సదరు వ్యాన్ ను చెక్ చేసి , రిపేరు నిమిత్తం 10 వేల రూపాయలు అవుతాదని చెప్పగా, ముద్దాయి ఎ 1, సదరు ఫిర్యాదుకి అడ్వాన్సు గా , 4 నకిలీ 500 రూపాయలు అనగా 2000 రూపాయలను ఇచ్చి, మిగిలినవి రిపేర్ అనంతరం ఇస్తానని చెప్పి వెళ్లినట్లు, అంతట మరుసటి రోజు వ్యాన్ రిపేర్ నిమిత్తం సామాలు కొనుటకు ముద్దాయి ఇచ్చిన 500 రూపాయల నోట్లను, ఫిర్యాది తీసి చూడగా అవి దొంగ నోట్లు అయి ఉన్నవి అంతట ఫిర్యాది బిక్కవోలు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా బిక్కవోలు ఎస్ ఐ కేసు నమోదు చేయడం జరిగింది. ఈస్ట్ జోన్ డి.ఎస్పి పి. విద్య ఆధ్వర్యంలో,అనపర్తి సి.ఐ, బిక్కవోలు,రంగంపేట పోలీస్ వారు బృందాలుగా ఏర్పడి, ముద్దాయిల యొక్క సమాచారం తెలుసుకోవడం జరిగినది. దర్యాప్తులో భాగంగా అనపర్తి సి.ఐ ది. 07.02.2025 వ తేదీన అనపర్తి సిఐ పై కేసులోని నలుగురు ముద్దాయిల ఏ 1 టూ ఏ 4లను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 756 నకిలీ 500 రూపాయల నోట్లు (విలువ మూడు లక్షల 78 వేల ను) స్వాధీన పరుచుకుని వారిని రిమాండ్ కు పంపడం జరిగింది. ఆ తరువాత రాబడిన సమాచారం మేరకు ది 14. 02.2025 వ తేదీ సాయంత్రం 4. 17 నిమిషాలకు, అసలు సూత్రధారి అయిన ముద్దాయి ఎ-5 కర్రీ మణికుమార్ ను గుంటూరు నందు తన నివాసం వద్ద పట్టుకుని అతని వద్ద నుండి 39,700 నకిలీ 500, 200 మరియు 100 రూపాయల నోట్లను (విలువ 1,02,80,000) మరియు కంప్యూటర్, సీపియూ, లామినేటర్, పెన్ డ్రైవ్లు, స్కానర్లు మరియు ఎస్ బి ఐ పేపర్ షీలను స్వాధీన పరుచుకుని శనివారం రిమాండ్ కు పంపడం జరుగుతుంది. మొత్తం 5 గురు ముద్దాయిల నుండి రూ. 1,06,58,000/- దొంగ నోట్లను, రూ. 9650/- అసలు కరెన్సీ నోట్లను మరియు ఇతర సామగ్రిని స్వాధీన పరచుకోవడం జరిగినది అని తెలిపారు. ఈ కేసును అన్ని కోణాలలో దర్యాప్తు చేసి, చాకచక్యంగా త్వరితగతిన ఛేదించిన అనపర్తి సి.ఐ సుమంత్,బిక్కవోలు పోలీస్ స్టేషన్ సబ్-ఇనస్పెక్టర్ వి రవి చంద్రకుమార్, అనపర్తి పోలీస్ స్టేషన్ సబ్-ఇనస్పెక్టర్ వి. శ్రీను, రంగంపేట పోలీస్ స్టేషన్ సబ్-ఇనస్పెక్టర్ టి. క్రిష్ణ సాయి, సిబ్బంది అయిన ఏ వి. సత్య ప్రసాద్,పి రఘు, కానిస్టేబుల్ వీరబాబు,కే తిరుమల యాదవ్, వి. త్రిమూర్తులు, వి.శివ,వి.రవి కుమార్, వి.వరప్రసాద్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ("1") ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను కలసి ఓట్లను అభ్యర్థించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి, పరిశీలకులు చింతల

అనపర్తిలో పట్టుభద్రుల ఓటర్స్‌ని కలిసి కూటమి ప్రభుత్వం గత 7 నెలలుగా చేసిన అభివృద్ధిని, రాబోయే రోజులలో చేయబోయే అభివృద్ధిని వివరిస్తూ ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ("1") ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవాల్సినదిగా అంగన్వాడీ టీచర్స్ పట్టుభద్రుల ఓటర్లను కోరిన అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు చింతల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్‌డిఏ నాయకులు, అనపర్తి మండల ఎన్‌డిఏ నాయకులు, అనపర్తి టౌన్ ఎన్‌డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మత్స్యకారుల అమలు చేసే పథకాలను అందే విధంగా కృషి

### గోదావరి బోటు మత్స్యకారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక
### ప్రమాణస్వీకారంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల... సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ఆంజనేయులు, తులసీదాస్





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మత్స్యకార కుటుంబాలకు అందజేసి వారి అభ్యున్నతకు కృషి చేస్తామని రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. స్థానిక పుష్కరాల రేవులో గోదావరి బోటు మత్స్యకారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం శనివారం జరిగింది. సంఘం అధ్యక్షులుగా మల్లాడి ఆంజనేయులు,కార్యదర్శిగా పాలెపు తులసీదాస్, ఉపాధ్యక్షులుగా మల్లాడి సతీష్, సంయుక్త కార్యదర్శిగా మల్లాడి సుబ్బు, కోశాధికారిగా నాటి రామకృష్ణ, సభ్యులుగా బలసాడి ధర్మారావు, ఆకుల ఎదులయ్య, పాలెపు శ్రీను, మల్లాడి సూర్యారావు, పెమ్మాడి పోశియ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మల్లాడి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొని మాట్లాడుతూ త్స్యకారులు నిత్యం గోదావరి, సముద్ర గర్భంలోకి వెళ్ళి ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కొంటూ చేపలను వేటాడతారన్నారు. వారిని అన్ని విధాలుగా వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు చేసే పథకాలను అందించే విధంగా కృషి చేస్తామన్నారు. మత్స్యకారులు తమ పిల్లలను వేటకు పంపకుండా బాగా చదివించాలని సూచించారు. బాగా చదువుకుంటే రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు లభిస్తాయని, జీవితంలో ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. సంఘం అధ్యక్షుడు మల్లాడి ఆంజనేయులు మాట్లాడుతూ మత్స్యకార కార్మికులకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉండి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏసమయంలో పిలిచిన అందుబాటులో ఉండి పనిచేస్తానని అన్నారు. నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు , టిడిపి నగర అధ్యక్షుడు రెడ్డి మణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడబాల రామకృష్ణారావులు పాల్గొని మాట్లాడుతూ మత్స్యకారులకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మత్స్యకారుల సమస్యను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని అభినందించారు. ముఖ్య అతిధులను సంఘం తరపున సత్కరించారు.



## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ సర్టిఫికేట్‌కు వేదురుపాక విద్యార్థుల ఎంపిక

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ సర్టిఫికేట్ (ఎన్ఎంఎంఎస్)కు మండలంలోని వెదురుపాక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పాఠశాల హెచ్ఎం పోలిశెట్టి రాంబాబు శనివారం విలేకరులకు తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతూ ఎన్ఎంఎంఎస్ ప్రవేశ పరీక్షలో పాఠశాలకు చెందిన ఎ.యశ్వంత్‌కుమార్, ఎన్.శరణ్య సత్య సంతోషిణి, వి.ఆర్య సుబ్రహ్మణ్యంలు అర్హత సాధించి, స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారన్నారు. ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ విద్యార్థులు అర్హత పొందడానికి వారికి అత్యుత్తమ శిక్షణనిచ్చిన గణిత ఉపాధ్యాయురాలు డి.బుల్లికుమారి, హెచ్ఎం రాంబాబును రామచంద్రపురం డీవైఈవో పి.రామలక్ష్మణమూర్తి, ఎంఈవో-2 వై.సూర్యనారాయణ, సర్పంచ్ పెద్దబ్బాయ్ తదితరులు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.



## ఎన్‌డిఏ కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖర్‌ని గెలిపించాలి

### - ఉపాధ్యాయ వర్గాన్ని కలిసిన టిడిపి బృందం

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సంబంధించి ఎన్ డి ఏ కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపించాలని కోరుతూ కొత్తపేట మండలం ఎన్డీయే సభ్యులు ఉపాధ్యాయులును కలసి విజ్ఞప్తి చేశారు వానపల్లి ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించుకుంటున్న ఉపాధ్యాయ వర్గాన్ని సర్పంచ్ పల్లి భీమారావు ఆధ్వర్యంలో టిడిపి బృందం కలిసింది ఓట్లు అభ్యర్థించింది. కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, క్లస్టర్ ఇంఛార్జి పల్లి ఏసు, కొత్తపేట నీటి సంఘం అధ్యక్షుడు బండారు వీరబాబు,వానపల్లి పార్టీ అధ్యక్షుడు నూకల వీరన్న, ఉప సర్పంచ్ గనిశెట్టి వీరేష్, యూనిట్ ఇంఛార్జిలు అప్పారి శ్రీను, సిద్దాబత్తుల బహదూర్, ముళ్ళ మోహనరావు,దూనబోయిన ఏడుకొండలు, బన్ను తదితరులు పాల్గొన్నారు.



### అమలాపురం వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో గడియారస్థంభం సెంటర్లో అమలాపురం వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అద్యక్షుడు బోనం సత్య వరప్రసాద్, సెక్రటరీ బూరగాయల శివరామకృష్ణ, ట్రెజరర్ పడాలనాయుడు ఇంటర్నేషనల్ ఏరియ వైస్ ప్రెసిడెంట్ గోకరకోండ నాగేంద్ర తదితరులు అద్వర్యం వహించారు. ఈ కార్యక్రమంలో పట్నలరమణ. నూకల సత్యనారాయణ, ఏరియా కోఆర్డినేటర్ తేతల సత్యనారాయణ రెడ్డి, డా.వైవి.నరసింహారావు గోపాలకృష్ణ. యర్రమిల్లి సత్య నారాయణమూర్తి, కేదారశెట్టి వెంకటేశ్వరరావు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అద్యక్షుడు బోనం సత్య వరప్రసాద్, సెక్రటరీ బూరగాయల శివరామకృష్ణ, ట్రెజరర్ పడాలనాయుడు ఇంటర్నేషనల్ ఏరియ వైస్ ప్రెసిడెంట్ గోకరకోండ నాగేంద్ర తదితరులు అద్వర్యం వహించారు. ఈ కార్యక్రమంలో పట్నలరమణ. నూకల సత్యనారాయణ, ఏరియా కోఆర్డినేటర్ తేతల సత్యనారాయణరెడ్డి, డా.వైవి నరసింహారావు గోపాలకృష్ణ, యర్రమిల్లి సత్యనారాయణ. మూర్తి. కేదారశెట్టి వెంకటేశ్వరరావు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### పంచాయితీలకు చెందిన చెత్తా చెదారాలకై

## సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లోని పంచాయి తీలకు చెందిన చెత్తా చెదారాలను స్థానిక డంప్ యార్డ్ కి తరలించి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలి పారు శనివారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ గారి ఛాంబర్ నందు మున్సిపల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధి కారులు గ్రామ పంచాయి తిల ఈ వో పి ఆర్ డి లతో సమావేశాన్ని నిర్వహించి అమలాపురం చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో చెత్తాచెదా రాలను డంపింగ్ చేస్తున్న రోడ్డు పక్కల ప్రాంతాలను గుర్తించి పిఆర్ సహకారం తో సీసీ కెమెరాలు ఏర్పా టు చేసి నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తూ చెత్తాచె దారాలను డంపింగ్ చేయకుండా అవసర మైతే జరిమానాలను మున్సిపల్ తీర్మానం ద్వారా విధించాలని ఆయన ఆదేశించారు. ఆ విధంగా పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారాల డంపింగ్ ప్రాంతాలను నిరోధిస్తూ నేరుగా గ్రామపంచాయి తీల నుండి చెత్తాచెదారాలను పట్టణ డంపింగ్ యార్డ్‌కి తరలించి శుద్ధి చేసేందుకు కార్యా చరణను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఓ ఎన్ జి సి, బైపాస్ రోడ్డు కిమ్స్ ఆసుపత్రి రోడ్ల వెంబడి చెత్తాచెదారాలు ఎక్కువగా డంపింగ్ చేస్తున్నారని ఈ విధంగా పట్టణ పరిసరాల లో సుమారు 10 డంపింగ్ యార్లు ఉన్నాయని వాటిపై నిఘా ఉంచి నేరుగా పట్టణ డంపింగ్ యార్డ్‌కు తరలించి శుద్ధి చేసేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించాలన్నారు ముందుగా గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్న చెత్తాచెదారాల డంపింగ్ యార్డు రూట్ లను ప్రాపర్ గా మ్యాపింగ్ చేస్తూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రోజువారీగా శుద్ధి చేసే ప్లాంట్ కు 30 టన్నుల చెత్తాచెదారాలను ప్రాసెసింగ్ చేసే సామర్థ్యం ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు అదేవిధంగా ఈవోపీఆర్డీ ల సమన్వయంతో బృందాలు ఏర్పాటు చేసి డంపింగ్ యార్డులు సర్వే నిర్వ హించాలని మున్సి పల్ కమిషనర్ కు సూచించారు. ఈనెల 20 వ తేదీ నాటికి పూర్తిస్థాయి సర్వే నివేదికలను సంబంధిత ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన ఆదే శించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, నరేగా ఏ పి డి రాంబాబు, పి ఆర్ డి ఇ లు రాజ్ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో వీరభద్రుని బోణం

### - ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న బండారు శ్రీనివాస్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మండలం మోడేకూరులో వీరభద్రుని బోణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు చింతపల్లి సత్తిపండు ఇంట జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరభద్రుని బాణంలో స్వామివారిని పల్లకిపై ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వీరభద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు కంఠంశెట్టి చంటి, చేకూరి కృష్ణంరాజు,గారపాటి శ్రీనివాస్ చౌదరి,బొక్క ఆదినారాయణ, చిక్కం శివాజీ నాయుడు, చింతపల్లి ఈశ్వరరావు, కేత వెంకట ధనరాజ్, చిలుకూరి శ్రీనివాసరావు,కుడిపూడి వెంకటేశ్వరరావు, గంధం బాలాజీ వక్కపట్ల చందు తదితరులు పాల్గొన్నారు.




## కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు పిలుపునిచ్చారు. రాయవరం శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏఎంవో రాంబాబు మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలు జ్ఞాన సముపార్జన సమావేశాలుగా మారాలన్నారు. సమావేశాల్లో ఉపాధ్యాయులు వారి బెస్ట్ ప్రాక్టీసెస్‌ను మిగిలిన ఉపాధ్యాయులకు పంచుకోవాలన్నారు. దీని ఒకరి ఆలోచనలు మరొకరు పంచుకొనే అవకాశం సమావేశాల్లో లభిస్తుందన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయుల అనుభవాలను ఫీడ్‌బ్యాక్ లింక్‌లో నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంఈవో-2 వై.సూర్యనారాయణ, పాఠశాల హెచ్ఎం వీఎస్ సునీత తదితరులు పాల్గొన్నారు. అలాగే చెల్లూరు, పసలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు.

### కోటిపల్లి నరసాపురం

## రైల్వే పనులపై హైకోర్టు స్టే



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కోటిపల్లి నర్సాపూర్ రైల్వే లైన్ భూసేకరణకు సంబంధించి 25 ఏళ్ల క్రితం సేకరించిన భూమికి సంబంధించి తమకు న్యాయం చేయాలని భట్నవిల్లి గ్రామ ప్రజలు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు న్యాయవాది రమేశ్‌చంద్ర వర్మ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న భూమి ధరలను ఇప్పించాలని లేదా తమ భూములను తిరిగి ఇచ్చేయాలని రైతులు పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. బట్నవెల్లి గ్రామానికి చెందిన రైతు పేరురు వైద్యనాథం మరియు 24మంది రైతులు 40 ఎకరాల భూమిలో వరి సాగు చేస్తున్న భూయజమానులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును హైకోర్టు న్యాయవాది మంగెన శ్రీరామరావు వాదించారు. దీంతో రైల్వే పనులు ఉన్న నిలుపుదల చేస్తూ గౌరవ హైకోర్టు స్టే ఇచ్చింది.. మరిన్ని వివరాలకు న్యాయవాది రమేష్ చంద్ర వర్మ (9010466566)



### కాంప్లెక్స్ సమావేశాలు

## వృత్తి నైపుణ్య కేంద్రాలు కావాలి



**అయినవిల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయులు వారి వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునే కేంద్రాలుగా మారాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా పేర్కొన్నారు. మండలంలోని సిరిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో డాక్టర్ బాషా మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయుల తరగతి గది అనుభవాలకు వేదికగా నిలవాలని, జ్ఞాన సముపార్జన సముదాయాలుగా ఉండాలని ఆకాంక్షించారు. సమావేశాల్లో అర్థవంతమైన చర్చలు జరగడం, ఉపాధ్యాయుల బెస్ట్ ప్రాక్టీసెస్‌ను మిగిలిన వారికి పంచడం ద్వారా కాంప్లెక్స్‌లు నాలెడ్జ్ కేంద్రాలుగా మారతాయనడంలో ఎటువంటి సందేహం ఉండదన్నారు. స్కూల్ కాంప్లెక్స్‌ల రీఆర్గనైజేషన్ అనంతరం జిల్లా వ్యాప్తంగా 87 స్కూల్ కాంప్లెక్స్‌ల్లో ఈ సమావేశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాల పనివేళలకు ఇబ్బంది లేకుండా, మధ్యాహ్న భోజనానికి ఆటం కలగకుండా ఉదయం సెషన్‌లో పాఠశాల నిర్వహించి, మధ్యాహ్నం సెషన్‌లో కాంప్లెక్స్ సమావేశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటైన కాంప్లెక్స్ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లు ఫలవంతమైనట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశాల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల పరిధిలోని 5,430 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న 1,2 తరగతుల ఉపాధ్యాయులకు, 3,4,5 తరగతుల ఉపాధ్యాయులకు వేర్వేరుగా తరగతులు నిర్వహించారు. అలాగే సబ్జెక్టు ఉపాధ్యాయులకు వేర్వేరు తరగతి గదుల్లో ఐఎఫ్‌పీల సాయంతో ఆన్‌లైన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ఉపాధ్యాయులందరూ డీఈవో డాక్టర్ సలీం బాషాను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎం నిమ్మకాయల గణేశ్వరరావు, ఎంఈవో-2 పెచ్చెట్టి శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


### జిల్లాలో ఇప్పటి వరకు

## బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదు

### - జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో పిల్లలకు కోడిగుడ్లను అందించడం తిరిగి ప్రారంభించండి.. పిల్లలకు బాగా ఉడికిన కోడిగుడ్లను అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి, జిల్లాలో ఇంతవరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు అవ్వలేదని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ తెలిపారు. శనివారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో బర్డ్ ఫ్లూ మీద కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్షించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 52 కమర్షియల్ పౌల్ట్రీ ఫార్మ్స్‌లో 32 లక్షల కోళ్లు,బ్యాక్యార్డ్ పౌల్ట్రీలలో 24 లక్షల కోళ్లు ఉన్నాయని.. వీటిలో ఇంతవరకు బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించలేదని పశుసంవర్ధక శాఖ అధికారులు కలెక్టర్కు తెలిపారు. చుట్టుప్రక్కల జిల్లాల్లో కూడా బర్డ్ ఫ్లూ కేసులు స్టెబిలైజ్ అయ్యాయని.. జిల్లాలో 41 ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు కలెక్టర్కు వివరించారు. పౌల్ట్రీ యజమానులు బర్డ్ ఫ్లూ కేసులను ఏమైనా దాచి పెడుతున్నారా..? ఇతర రాష్ట్రాల నుంచి , చుట్టుపక్కల జిల్లా ల నుంచి కోళ్లు జిల్లాలోకి సరఫరా అవుతున్నాయా అని అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంతవరకు ఎటువంటి బర్డ్ ఫ్లూ కేసులు నమోదనందున.. చుట్టుపక్కల జిల్లాలో కూడా కేసులు స్టెబిలైజ్ అవుతున్న నేపథ్యంలో.. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో తిరిగి కోడిగుడ్లను పిల్లలకు అందించాలని ఆదేశించారు. కోడిగుడ్లను బాగా ఉడికించి మాత్రమే పిల్లలకు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గత కొన్ని రోజులుగా బర్డ్ ఫ్లూ కారణంగా జిల్లాలో 10 చెక్పోస్టులు ఏర్పాటు చేసి కోళ్లు, కోళ్ల ఉత్పత్తులను జిల్లాలోకి రావడంపై ఆంక్షలు విధించడం జరిగిందని .. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ కేసులు స్టెబిలైజ్ అయిన నేపథ్యంలో ఆరోగ్యవంతమైన కోళ్లను జిల్లాలోకి అనుమతించాలని అధికారులను ఆదేశించారు. కోడిగుడ్లు, మాంసం విక్రయదారుల మీద కూడా ఎటువంటి ఆంక్షలు విధించవద్దని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. మాంసం విక్రయదారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లాలో బర్డ్ ఫ్లూలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయా రెడ్డి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కేలక్ష్మీనారాయణ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 'అనంత'లో జననీ మిత్ర యాప్ ప్రారంభం

**కూడేరు, విశ్వం వాయిస్ న్యూస్ :** గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత, మాతాశిశు మరణాలను నివారించేందుకు ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జననీ మిత్ర యాప్‌ను రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండియన్ ప్రారంభించారు. మోడల్ పీహెచ్‌సీగా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేసిన అనంతపురం జిల్లా కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి యాప్‌ను ప్రారంభించారు. జిల్లాలోని కూడేరు, పామిడి మండలాల్లో రక్తహీనత కేసులు ఎక్కువగా నమోదయ్యాయని అందుకే కూడేరును పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని తెలిపారు. అందుబాటులోని సాంకేతిక వనరులను ఉపయోగించి.. రక్తహీనత, మతాశిశు మరణాలను నివారించడమే పైలెట్ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని చెప్పారు.



## జిల్లాలో 92 పోలింగ్ కేంద్రాలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల ద్వైవార్షిక పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ ఈనెల 27న జరుగుతుందని, అందుకు పూర్తి అవగాహనతో సిబ్బంది ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి సూచించారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు తొలి విడత శిక్షణ కార్యక్రమం జరిగింది. దీనికి హాజరైన డీఆర్వో సీతారామమూర్తి మాట్లాడుతూ జిల్లాలో 92 పోలిం గ్ కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నారని, వాటిలో 102 మంది పీవోలు, 102 మంది ఏపీవోలు నియమించామన్నారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను ఎమ్మెల్సీ ఎన్నికలతో పోలిస్తే భిన్నంగా ఉంటాయన్నారు.



# స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం ఈ నెల మూడో శనివారం వేడుకగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్, కాకినాడ లో జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్ ) ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. కమల కుమారి పాల్గొని విద్యార్థులకు శుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ నెల స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం థీమ్ తడి, పొడి వ్యర్థాలను వేరు చేయడం అని పేర్కొంటూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పర్యావరణాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి డాక్టర్ ఎం. పోచయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ కె. హరి బాబు , డా జోసెఫ్ స్టీఫెన్, డా గోపి, హేమలత, మణికంఠేశ్వర్ రెడ్డి మరియు ఇతర బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్యాంపస్ పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు, చెత్తను వేరు చేయడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 మరియు 2 వాలంటీర్లు నిర్వహించారు.



## ఇంట్లోవాళ్లే చంపేశారు !

**కంభం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓ యువకుడిని ముక్కలుగా నరికి గోతాల్లో కట్టి పంట కాలువ పక్కన పడేసిన ఘటన ప్రకాశం జిల్లా కంభంలో ఆలస్యంగా వెలుగుచూసింది. కుటుంబ సభ్యులే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. దీంతో పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కంభం పట్టణం మేదరవీధికి చెందిన కందం సుబ్బారావు, లక్ష్మీదేవి దంపతులకు నలుగురు కుమారులు. వీరిలో మూడో కుమారుడైన శ్యాంప్రసాద్(34)ఆటోడ్రైవర్‌గా ఉంటూ కూలి పనులూ చేస్తున్నాడు. అవివాహితుడు. సుబ్బారావు నాలుగేళ్ల క్రితమే మృతి చెందాడు. శ్యాంప్రసాద్‌కు మిగిలిన ముగ్గు రు అన్నదమ్ములతో తరచూ ఘర్షణ జరిగేది. ఈ నేపథ్యంలోనే శ్యాంప్రసాద్ హత్య ఇంటిలోనే జరిగింది. అతడి శరీరాన్ని ముక్కలుగా నరికి తల, మొండెం ఒక ప్లాస్టిక్ సంచిలో కుక్కారు. కాళ్లూ, చేతులు మరో సంచిలో ఉంచి ఇంటి సమీపంలోని పంట కాలువ వద్ద పడేశారు. కంభం సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐ నరసింహారావు త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని డీఎస్పీ నాగరాజు తెలిపారు.

# అన్ని స్థానాల్లో ఎంపీఎస్ విద్యార్థులదే హవా

- చిత్రలేఖనం, వ్యాస రచన పోటీల్లో ఎంపీఎస్ విద్యార్థుల ప్రతిభ
- విద్యార్థులకు అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండపేట రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీల్లో మండపేట ఎంపీఎస్ విద్యార్థులు సత్తా చాటారు. రెండు విభాగాల్లోనూ, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో మొత్తం ఆరు స్థానాలను దక్కించుకున్నారు. ఈ మేరకు ముమ్మిడివరం లో జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ విద్యార్థులను, స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. వ్యాస రచన పోటీల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన 10వ తరగతి విద్యార్థులు తలాటి హాసిని దుర్గా శివ సత్య, దుగ్గిరాల శేషశ్రీ, తోరాటి ప్రవల్లిక మాధురిలతో పాటు చిత్ర లేఖనంలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన వల్లు దేవేంద్ర



నాగసాయి, షారున్ రోజా, మానేపల్లి కీర్తి లకు కలెక్టర్ ప్రత్యేక బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ అకౌంటెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల తొలగింపు వేగవంతం చేయాలి

**రాజమహేంద్రవరం సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆక్రమణల తొలగింపు పనులు వేగవంతం చేయాలని కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. ఆయన టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలపై సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది నిబద్ధతతో పనిచేసి నగరపాలక సంస్థ ప్రతిష్టను ఇనుమడింపజేయాలన్నారు. డీపీఎంఎస్ ద్వారా వచ్చే ప్రతి భవన నిర్మాణ దరఖాస్తును పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, బీపీఎస్ దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించడానికి అవసరమైన



అన్ని పత్రాలు జతచేసి దా ఖలు చేయాలన్నారు. లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్ (ఎల్‌టీపీ)కి ఫోను చేసి దరఖాస్తుతో పాటు జత చేయుచున్న పత్రాల గురించి ఆరా తీశారు. విస్తరణ చేయాల్సిన రహదారులలో ఉన్న భవన యజమానుల నుంచి పత్రా లను వెంటనే సేకరించాలన్నారు. నగరంలో జంక్షన్ల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయా లన్నారు. కోటిపల్లి బ స్టాండ్ వద్ద అనుమతిలేకుండా ఏర్పాటు చేసిన కంటైనరును తొలగించాలని టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ (టీపీబీవో)లను ఆదేశించారు.

## కొమరరిపట్నంలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామపంచాయతీ పరిధిలో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా గ్రామపంచాయతీ అధికారి హాజరై డోర్ టు డోర్ తిరిగి ప్రజలకు తడి చెత్త మరియు పొడి చెత్త వేరు చేయు విషయమై అవగాహన కల్పించడం జరిగినది. తదుపరి బట్టు వాని చెరువు వద్ద ఉన్న ఎస్డబ్ల్యుపిసి షెడ్ నందు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి నాడెప్ పిట్స్ లో వేయటం తదుపరి వర్మి తొట్టెలలో వేయు విధానము తద్వారా వర్మి తయారయ్యే ప్రక్రియను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో డివిజనల్ పంచాయతీ అధికారి, పంచాయతీ విస్తరణాధికారి, పంచాయతీ కార్యదర్శి, దీపి ఆర్సి, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, అంగన్వా డి టీచర్లు, హెల్త్ సిబ్బంది, మరియు పంచాయతీ సిబ్బంది హాజరయ్యారు.

## పారదర్శకంగా భూముల రీసర్వే : సబ్ కలెక్టర్

**బి.కొత్తకోట, విశ్వం వాయిస్ న్యూస్ :** మదనపల్లె డివిజనలో భూముల రీసర్వే పారదర్శకంగా చేపడుతున్నామని మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు. బి.కొత్తకోట మండలంలో ఆయన పర్యటించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఫ్రీహోల్డ్ భూములు, రెవెన్యూ సదస్సు అర్జీలు, రీసర్వేలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ బి.కొత్తకోట, మదనపల్లె రెవెన్యూ సదస్సులో అధికంగా 1023 అర్జీలు వచ్చాయన్నారు. బి.కొత్తకోట పట్టణంలో ఆక్రమణలు ఎక్కువయ్యాయని, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి దౌర్జ న్యాలు చేస్తున్నారని కొందరు సబ్‌కలెక్టర్ లికిత పూర్వకంగా తగిన ఆధారాలతో నివేదించారు.

# సాయిప్రియ సేవాసమితి 133 వారం అన్నదానం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ ట్రేడర్స్ యజమాని, పిఠాపురం నియోజక వర్గం జనసేన పార్టీ నాయకులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 133 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల మధ్య మొత్తం 740 మందికి అన్నదానం చేసారు. దీంతో అన్న దానాన్ని స్వీకరించిన వారు తమ



సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం అన్నదానంలో స్వచ్ఛందంగా వడ్డింపు సేవలను అందించిన పిఠాపురం నగరజనసేన నాయకులు అల్లంకిషోర్, జ్యోతుల అజయ్, కీర్తి చిన్నా, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను, నురుకుర్తి చంద్రశేఖర్ లను జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. ఈ అన్న సదుపాయ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి ప్రధాన కార్యాలయం శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపును ఇచ్చింది.

# అల్లవరంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం గ్రామ పంచాయతీ ఏరియా మెయిన్ విలేజ్ నందు పంచాయతీ కార్యదర్శి ఎస్ రాజమోహన్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఈ క్రింది కార్య క్రమములు నిర్వహించడం జరిగింది. ర్యాలీ నిర్వ హించి నినాదాలతో ప్రజలందరికి అవగాహన కల్పించడం జరిగింది.ప్రతి ఇంటి ఇంటింటికి తిరిగి తడి చెత్త – పొడి చెత్త వేరు చేయడంపై లైవ్ డెమోన్స్ట్రేషన్ చేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అధికారులు, ప్రజలు మరియు ఉద్యోగులు అందరు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది. శ్రమదానం ద్వారా పారిశుధ్య కార్యక్రమములు నిర్వహించి శాస (స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర) ప్రాధాన్యతను తెలియచేయడం జరిగింది. ఆఫీస్ లోపల క్లీనింగ్, ఆఫీస్ చుట్టూ ఉన్న పరిసరాలతో సహా పరిశుభ్రపరచి శ్రమ దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల తహసీల్దార్ వి.వి.యల్. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఒ, హెల్త్ సిబ్బంది, ఎస్ హెచ్‌జి సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## జాతీయ మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ పరీక్షలో వెలగతోడు ఉన్నత పాఠశాల విద్యార్థుల విశేష ప్రతిభ




**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన జాతీయ మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ (ఎన్ ఎం ఎం ఎస్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వెలగతోడు జిల్లా పరిషత్ విద్యార్థులు పొదిలాపు ప్రణవి, శొంఠేణి సుప్రజ రమణి, వానపల్లి ఈశ్వర వర ప్రసాద్, షేక్ అబ్దుల్ నజీర్, కాసాని వెంకట సుభాష్. ఈ సందర్భంగా విశేష ప్రతిభ కనబరిచి పరీక్షలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మీనారాయణ పాఠశాలలో అభినందనలు తెలియజేశారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సంవత్సరానికి 12,000/- చొప్పున 4 సంవత్సరాలకు 48,000/- నగదును కేంద్ర ప్రభుత్వం ద్వారా స్కాలర్షిప్ క్రింద పొందుతారు. ఈ స్కాలర్షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో యస్. శ్రీనివాసరావు, యం. యం. అలీ, ఆర్. ఏసురాజు, సి.హెచ్. సాయిబాబు, వీరభద్రరావు, జనార్ధనరావు, మహమ్మద్ సఫీర్ అహమ్మద్, యం.సహదేవుడు, ఎ.ఆనందరాజు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి భారీ ఎదురుదెబ్బ..

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో వైసీపీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒక్కొక్కరిగా వైసీపీని వీడుతూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి షాక్ ఇస్తున్నారు. ఇప్పటికే తుని పట్టణానికి చెందిన ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరగా.. అదే పార్టీకి చెందిన మరో 10 మంది కౌన్సిలర్లు తాజాగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో మ్మొత్తం 13 మంది కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పినట్లు అయ్యింది. వీరందరికీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.త్వరలో తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఇంత మంది ఫ్యాన్ పార్టీని వీడడంపై జిల్లాలో ఇప్పుడు పెద్దఎత్తున చర్చ నడుస్తోంది. జిల్లాకు చెందిన మరికొంతమంది ముఖ్య నేతలు సైతం కూటమిలోని ఏదో ఒక పార్టీలో చేరేందుకు చూస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, గతేడాది జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. అప్పట్నుంచి వైఎస్ జగన్ తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితం అయ్యారు.

# పురుషోత్తపట్నంలో చెరుకూరి వెంకట్రావు కుటుంబాన్ని పరామర్శించిన పెందుర్తి అభిరామ్



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:
సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ప్రముఖ టిడిపి నాయకులు చెరుకూరి వెంకట్రావు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ వారి కుటుంబాన్ని సందర్శించి వారిని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు.

వారి వెంట తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఎంపీపీ స్కూల్ లో ఆహార పదార్థాలు తనిఖీ చేసిన
# ఏజెన్సీ డీఈఓ,పారా లీగల్ వాలంటీర్స్



దేవీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజక వర్గం, దేవీ పట్నం మండలం, ఇందుకూరు గ్రామంలోని ఎంపీపీ స్కూల్ లో విద్యార్థుల హాజరును, ఆకస్మి కంగా మధ్యాహ్న భోజనం ఆహార పదార్థాలు రుచి చూసి పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో రోజు వారి మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఏజెన్సీ డీఈఓ వై. మల్లేశ్వరరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్స్ తెల్లం శేఖర్, యలగాడ నాగేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం కోనపర్తి సీతారత్నం,ఉపాధ్యాయురాలు గుమ్మడి కృష్ణవేణి, మధ్యాహ్నం భోజన పథకం వర్కర్ పార్వతి, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదిత్యలో అలరించిన గరికిపాటి గురజాడ



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:
స్థానిక ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి అధ్యక్షతన ప్రిన్సిపాల్ ఎస్. కె.ఎన్ రెహమాన్ సమక్షంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.వి.ఎస్.నాగేశ్వరరావు నేతృత్వంలో ఎన్.ఎస్.ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ల కు వ్యక్తిత్వ వికాసం గురించిన సభ జరిగింది. ముందుగా డాక్టర్ బి రమాదేవి సరస్వతి ప్రార్థన చేయగా,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ హరిప్రియ,డా గరికిపాటి గురజాడను గురించి కొన్ని విశేషణాలు కొన్ని విశేషాలు పరిచయ వాక్యాలుగా చెప్పారు. ఈ సభకు ప్రధాన వక్తగా అనంతపురం కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు, మరియు ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ గరికిపాటి గురజాడ అద్భుతమైన వాక్చాతుర్యంతో వాలంటీర్లను అలరించారు. వ్యక్తిత్వ వికాసం నేర్పడం లో భాగంగా, వారు మహాభారతంలోని శకుంతలో పాఖ్యానము నల దమ యంతుల కథ, మహాభాగవతము లోని కొన్ని కథలు,మను చరిత్రలోని ప్రవరుని కథ తీసుకుని,నేటి కాలానుగుణంగా అన్వయించి తన ఉపన్యాసాన్ని కొనసాగించారు. అంతే కాకుండా తల్లిదండ్రులను గురువులను గౌర వించాలని, చదువు, ఉద్యోగాలు వంటి విషయాలలో, తమకు ఇష్టమైన రీతిలో వెళితే అత్యున్నత స్థితికి చేరడం ఖాయమని,ప్రతి ఒక్కరూ గుంపులో గొర్రెల్లాగా కాకుండా, ఒక క్రొత్త ఆలోచనలతో, క్రొత్త ప్రణాళికతో ముందుకు సాగాలని తెలియజేశారు. తనకు వివేకానందుడు ఆదర్శనీయుడని తెలిపారు. ప్రతి ఒక్కరూ తనతో సహా సొంత గుర్తింపు తెచ్చుకుని సమాజానికి ఉపయోగపడాలని, చెట్టు పేరు చెప్పుకునే కాయల మ్ముకుని బ్రతికితే,అది ఎంతో కాలం నిలవదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఇష్టం లేని చదువుతో తాను పడిన ఇబ్బంది వివరించారు. తనకు నచ్చిన బాటలో వెళ్లి తెలుగు,సంస్కృతం చదువుకుని,తాను జీవితం లో ఎలా ఉన్నతకి చేరారో తన జీవితంలోని విశేషాలను తెలియజేశారు.తల్లిదండ్రులు కు ఇష్టం లేకుండా పెళ్లిళ్ల విషయంలో నిర్ణయం తీసుకోకూడదని, వాళ్ళను నొప్పించకుండా, ఒప్పించి పెళ్ళిళ్లు చేసుకోవాలని, విలువలతో కూడిన జీవితం గడిపితే ఎప్పుడైనా సత్ఫలితం వస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రభుత్వ ఎయిడ్స్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వి.ఆర్.మూర్తి,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి,కె .మహేశ్వరి, పి.సాయి. పాల్గొన్నారు. చివరిగా డాక్టరు గురజాడ గరికపాటికి, పుష్ప మాలలు వేసి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.ఈ కార్యక్రమం లో ఆదిత్య తరపున డాక్టర్ బి హెచ్ వి రమాదేవి కొన్ని ఆట వెలదులు,చంపకమాల, తేటగీతి పద్యాలను అక్షరమాలగా సమర్పించడం విశేషం! తదుపరి వ్యక్తిత్వ వికాసంలో వేల తరగతులు నిర్వహించిన డా.ఎం.వి.ఆర్. మూర్తికి, ఎన్.ఎస్.ఎస్. లో అత్యంత చురుకుగా వ్యవహరిస్తున్న ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.సాయికి సత్కారం జరిగింది.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



- హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి
- సీనియార్టీ ప్రాతిపదికన వేతనాలు ఇవ్వాలి
- అప్కాస్ రద్దు వార్తలను ఖండిస్తున్నాం
- రాజమండ్రిలో జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం హాజరైన జి. సంపత్ కుమార్,అ పి.గురునాథ్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:
రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి. ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కాంటాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కె. సుమన్, సహాధ్యక్షులు గంట సంపత్ కుమార్ కోరారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో శనివారం పర్యటించి పలు శాఖలో పనిచేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో మమేక మయ్యారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లమిల్లి ఆది రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సుమన్, సంపత్ కుమార్, అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెదపాటి గురునాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు అయినప్పటికీ రాష్ట్రంలో మెప్మా, సెర్ప్ పనిచేసే ఉద్యోగులకు అప్పటి ప్రభుత్వం హెచ్ ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించిందని ప్రస్తుతం అందరూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కీలక ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నారని వీరికి భద్రత లేని కారణంగా అనేక ఇక్కట్లు పడుతున్నారని తెలుపుతూ అందరికీ హెస్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రతతో పాటు, భరోసా కల్పించాలనికోరారు. ఇటీవల మంత్రివర్గం సమావేశంలో ఆప్కా స్ ను రద్దు చేస్తున్నట్లు వస్తున్న ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుపుతూ ప్రభుత్వం మరలా ప్రైవేటు ఏజెన్సీల దోపిడీకి గురి అయ్యేటట్లుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులను బయటకు నెట్ట వద్దని తెలుపుతూ మెరుగైన విధానాన్ని తీసుకుని వచ్చి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు., అలాగే ఆప్కాస్ రద్దుపై వస్తున్న ప్రకటనలను ప్రభుత్వం ఖండిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సీనియారిటీ ప్రకారం జీతం లేక నిన్న మొన్నటి రోజున చేరిన ఉద్యోగికి ఒకే జీతం అలాగే 20 సంవత్సరాల క్రితం చేరిన ఉద్యోగికి ఒకే జీతం ఇస్తున్న కారణంగా ఉద్యోగుల అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు .అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ సీనియార్టీని బట్టి వార్షిక ఇంక్రిమెంటు తరహాలో సంవత్సరానికి ఒకసారి కొంత వేతనం పెంచాలని తెలుపుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకుని వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. సమాజంలో పాల్గొన్న వారిలో మెడికల్ అండ్ హెల్త్ సుధాకర్, రాజమండ్రి మున్సిపాలిటీ నుంచి పి. లోవరాజు, సోషల్ వెల్ఫేర్ నుంచి ఎడ్ల బుజ్జిబాబు, సుధాకర్,మహిళా నాయకురాలు సుశీల (నాని),తదితరులు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థి చేతులు నరకడం
# హేయమైనచర్య

వాడిచేతులు నరికితెస్తే రూ.కోటి ఇస్తానని ఉదయనిధి స్టాలిన్ ప్రకటించాలి
మానవహక్కుల ఉద్యమకారిణి జాతీయ చైర్ పర్సన్ విజయ చిలి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:
తమిళనాడులో దళిత విద్యార్థి బుల్లెట్ బండి నడిపాడని అతని చేతులు నరకడం హేయమైన చర్య అని మానవ హక్కుల ఉద్యమకారిణి ,జాతీయ చైర్ పర్సన్ విజయ చిలి ఆవేదన వ్యక్తంచేశారు.సమాజం లో ఇంకా అసమానతలు కొనసాగడం విచార కర మని అన్నారు. తమిళనాడు డిప్యూటీ సీఎం ఉద యనిధి స్టాలిన్ సనాతన ధర్మం గురించి మాట్లాడుతూ వారి తలనరికి తేస్తే రూ.కోటి ఇస్తానన్నారు.ఇప్పుడు ఆయన తన రాష్ట్రంలో జరిగిన ఈ ఘోర సంఘటనకు స్పందించి దళిత విద్యార్థి చేతులు నరికిన వాడి చేతులు నరికి తెస్తే రూ.కోటి ఇస్తానని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఇప్పటికీ వివక్ష కొనసాగుతోంది.మన సమాజం ఎటువైపు వెళుతుందో అర్థంకావడంలేదని విచారం వ్యక్తంచేశారు.
ఇలాంటి అమానుషం ఘట నలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి విజయ చిలి కోరారు.


## సిడీపీఓ జె. ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో
# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం జడ్పీ హైస్కూల్ నందు 13వ తారీకు నుండి 15వ తారీఖు వరకు మూడు రోజులుగా పోషణ్ భీ – పడాయి భీ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న నేపథ్యంలో కోరు కొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సీతానగరం మండలం అంగన్వాడి కార్యకర్తలకు సిడిపిఓజె ఝాన్సీ లక్ష్మిపర్య వేక్షణలో 48 మంది ముగ్గుళ్ళ మరియు సీతా నగరం సెక్టార్ కు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలకు సూ పర్వైజర్ కె.పెద్దిలక్ష్మి ఎం. వరలక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పిల్లల యొక్క సంపూర్ణ పోషణ (లోపాలు లేని)అవసరాలకు తగినట్లు అంగన్వాడీ కేంద్రాలు, ఇండ్ల వద్ద తల్లులు కూడా అందించే విధంగా 0-6 సంవత్సరముల మధ్యగల పిల్లలకు విద్యా నైపుణ్యాన్ని మెరుగుపరిచి విష యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. .ఎంఈఓ 2 నోడల్ ఆఫీసర్ చంద్రకుమార్ శిక్షణ తరగతులను సందర్శించారు.

# ఫీజులు, పరీక్షలు పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురి చెయ్యద్దు

- ఎస్ఎఫ్ఐ డిమాండ్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:
పరీక్షల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు విద్యా ర్థులపై ఒత్తిడి తెస్తున్నారని, ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డి.ఇ. ఓ వాసుదేవరావుకి, ఇంటర్మీడియట్ ఆర్.ఐ. ఓ నంసింహారావుకు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై. భాస్కర్,ఎన్.రాజా మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా టైమింగ్స్ ఉంటు న్నాయని ఉదయం 6:30 నుండి సాయంత్రం 8 గంటల వరకు పాఠశాలలు, కళాశాలలు నడుస్తున్నాయని పరీక్షలు దగ్గరికి వస్తున్నాయని అనే పేరుతో విద్యార్థులపై అధిక ఒత్తిడి చేస్తూ ఫీజు కట్టని వారికి పరీక్ష హాల్ టికెట్లు ఇవ్వమని బెదిరిస్తున్న యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. డి ఇ ఓ వాసుదేవరావు మాట్లాడుతూ ఇలాంటి సమస్యలు ఏమైనా వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురమ్మని చెప్పారు వాళ్లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక కార్యదర్శి కనక, ఉపాధ్యక్షులు కె. జ్యోతి నగర కమిటీ సభ్యులు నాగ చైతన్య, కనక, తేజ, జోసెఫ్, కార్తీక్, మనోజ్,కుమార్ పాల్గొన్నారు.

# దళిత విద్యార్థి చేతులు నరకడం అమానుషానికి పరాకాష్ట

-యూపీలో గుర్రం ఎక్కాడని పెళ్లికొడుకుని చంపేశారు.
సమాజంలో ఈ వివక్ష ఏమిటి - సంఘటనపై పూర్తి దర్యాప్తు చెయ్యాలి
ఆంధ్ర మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు ఉల్లంరవి డిమాండ్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:
దళిత విద్యార్థి బుల్లెట్ నడుపుతున్నాడని రెండు చేతులు నరకడం అమానుషానికి పరాకాష్ట అని ఆంధ్ర మాలమహానాడు రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు ఉల్లంరవి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఒక ప్రకటనలో రవి మాట్లాడుతూ దళిత బిడ్డ బుల్లెట్ నడపకూడదా అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు వచ్చిన సమాజంలో ఇంకా ఈ వివక్ష ఏమిటని, గతంలో ఉత్తరప్రదేశ్ లో గుర్రం ఎక్కాడని ఒక పెళ్ళి కొడుకుని చంపేశారు.దళితులు బుల్లెట్ నడపకూడదా, గుర్రం ఎక్కకూడదా అని తీవ్ర స్వరంతో ఖండించారు.ఈ ప్రభుత్వాలను తప్పు పట్టడం కాదు, ఇటువంటి సంఘటనలు సమాజంలో జరుగుతున్న పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటున్నాయి. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఈ సంఘటనపై పూర్తి దర్యాప్తు చేసి సంఘటనకు పాల్పడిన దుండగులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీగా జె.టి.రామారావును గెలిపించండి

- ప్రజా సమస్యలపై ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్న రామారావు నీ శాసనమండలికి పంపిద్దాం
- పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు జె.టి కి వేయాలి
- జంగాల సింగరయ్య యాదవ్,రావి శ్రీనివాస్ వినతి




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:
ఉమ్మడిగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రజా సంఘాల జె.ఎ.సి. చైర్మన్, ప్రజా సేవకుడు జె.టి.రామారావుకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి ఎమ్మెల్సీగా గెలిపిం చాలని సోషల్ జస్టిస్ ఫోరం ( ఎస్.జె.ఎఫ్) రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ జంగాల సింగరయ్య యాదవ్, రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్ కోరారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఎస్.జె.ఎఫ్. తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.జె.టి.రామారావు ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని అలాంటి నేతను శాసనమండలికి పంపిస్తే విద్యార్థి ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై మండలిలో ప్రజల గొంతు అవుతారని పేర్కొన్నారు.సకల జనులకు సమధర్మం, సమన్యాయం, సామాజిక న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసా గుతుందని వారు తెలిపారు. అభ్యర్థి జె.టి.రామారావు మాట్లాడుతూ ప్రజలు కోసం పనిచేసే తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.


# మోడీ ఆధ్వర్యంలో అగ్రదేశాల సరసన భారత్- నాగేంద్ర

- ప్రజా సమస్యలపై పోరు ఉధృతం- ఏపీఆర్



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:
కేంద్రంలో ముచ్చటగా మూడోసారి భారతీయ జనతా పార్టీ మోడీ ఆధ్వర్యంలో అధికారం చేపట్టి అగ్రదేశాల సరసన నిలిచిందని ప్రస్తుతం మోడీ అమెరికాలో చేస్తున్న పర్యటనే నిదర్శనమని భాజపా జిల్లాఅధ్యక్షులు పిక్కి నాగేంద్ర తెలిపారు. శనివారం కోరుకొండలో భాజపా సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరి ఆధ్వర్యంలో కోరుకొండ,సీతానగరం మండలాల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా భాజపా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారధ్యంలో భారత్ అగ్రదేశాల సరసన నిలిచిందన్నారు. గతంలో భారత్ ఆర్థిక వ్యవస్థ అట్టడుగున ఉండేదని,మోడీ వచ్చాక ప్రస్తుతం 11వ స్థానంలో ఉందని, దానిని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్ 50లక్షల కోట్లతో తయారవుతుందన్నారు. నియోజవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్నచౌదరి మాట్లాడుతూ నూతన కమిటీలు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరుబాట పడుతూ, స్థానిక సంస్థల విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరి మాట్లాడుతూ నూతన కమిటీలతో క్షేత్రస్థాయిలో భాజపా బలం మరింత పెరిగిందని, మోడీ ఆధ్వర్యంలో రైల్వే, విమాన, హైవేల అభివృద్ధి తారస్థాయికి చేరిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మోడీ పోలవరం, అమరావతి, విశాఖ ఉక్కుఫ్యాక్టరీ అభివృద్ధి కొట్లాది రూపాయలు వెచ్చించి, ప్రగతి ప్రధాన నడిపిస్తున్నారన్నారు. కోరుకొండ భాజపా మండల అధ్యక్షులు అడపా సురేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు సామవేదం రమణి, మద్రి వెన్నెల, లోవ ప్రసాద్, సీతానగరం భాజపా మండల అధ్యక్షురాలుగా రాపాక వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షులు నాళం లక్ష్మణరావు, గేదెల శ్రీనివాస్, కోశాధికారి వి రామకృష్ణ, కార్యదర్శి నాగరాజు, రమేష్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కోరుకొండ, సీతానగరం మండలాల నూతన కమిటీ సభ్యులను జిల్లాఅధ్యక్షుడు పిక్కి ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన అడ్డాల



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:
ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ దేశాలమేరకు కోరుకొండ మండలంలో ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీను తెలిపారు. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొల్లెద్దుపాలెం, కోటికేశవరం, కోటి తదితర గ్రామాల్లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను, గ్రాడ్యుట్స్ ను కలిసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. కోటి కేశవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యసిబ్బందిని కలిసి పేరాభక్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు.రాష్ట్ర అభివృద్ధి యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కుమొదటి ప్రాధాన్యత ఓటు వేసి,అఖండ మెజార్టీ చేకూర్చాలన్నారు. కూటమి ప్రభుత్వం త్వరలోనే ఉపాధ్యాయ నియా మకంతో పాటు ఉపాధ్యాయ సమస్యలపైన దృష్టి కేంద్రీకరించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, జన సైనికులు, వైద్య, ఉపా ధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి

- పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ .



**అచ్చంపేట, విశ్వం వాయిస్ న్యూస్ :**

అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిపించాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిశీలకులు నల్లపాటి రాము అచ్చంపేట మండల నాయకులు కస్తాల గ్రామం లోని పట్టభద్రులను గ్రాడ్యుయేట్లును ఓట్లు అభ్యర్థించారు. కస్తాల గ్రామంలో ఓట్లు ఉన్న ప్రతి వ్యక్తిని కలసి మొదటి ప్రాధాన్యత ఒకటో అంకే పై తమ ఓటు వేసి ఆలపాటి ని గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# 23 వ రోజు కు చేరిన భూ దాతల దీక్ష

భూ దాతల సమస్య పట్టని అధికారులు - వై సి పి సీనియర్ నేత రామదాసు.

**దుంబ్రిగూడ, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్ర0 లోని ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణానికి భూములు ఇచ్చిన గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపిటిసి, వైసిపి సీనియర్ నేత తా 0గుల రామదాసు ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమం శనివారం నాటికీ 23వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో శనివారం భూ దాతల కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టిన అనంతరం ఈ సందర్భంగా రామదాసు మాట్లాడుతూ 23 రోజులుగా భూములు ఇచ్చిన గిరిజన కుటుంబాలు తమకు న్యాయం చేయాలని వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న కూటమి ప్రభుత్వానికి కనీసం స్పందన కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఇదే మార్గంలో జిల్లా ఉన్నత అధికారులు, టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు వెళుతున్న భూ బాధితులు చేపడుతున్న నిరసనవైపు పట్టకపోవడం బాధాకరమని అధికారుల నిర్లక్ష్య తీరు పై ఆయన మండి పడ్డారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, జిల్లా ఉన్నత అధికారులు స్పందించి భూములు ఇచ్చిన గిరిజన కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేదంటే ఈ నిరసన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# గ్రామసభల ద్వారానే హరిత కాంప్లెక్స్ షాపులను గిరిజనులకు కేటాయించాలి

- జాతీయ మానవ హక్కుల సంఘం ఎస్టీ సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు నక్క సాయిబాబు



**ఎటపాక / భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలో తెలంగాణ టూరిజం వారి ఆధ్వర్యంలో హరిత టూరిజం వద్ద నిర్మించినటువంటి షాపింగ్ కాంప్లెక్స్ అన్నిటిని కేవలం అర్హులైన గిరిజనులకు మాత్రమే కేటాయించాలని జాతీయ మానవ హక్కుల సంఘం ఎస్టీ సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు నక్క సాయిబాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గం పూర్తిస్థాయి ఏజెన్సీ ప్రాంతమని , ఇక్కడ రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ లో పొందుపరిచినటువంటి ఏజెన్సీలోని 1/70 , పీసా చట్టం ప్రకారం హరిత టూరిజం ఆధ్వర్యంలో నిర్మించిన షాపులను కేవలం గిరిజనులకు , అది కూడా గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల పేర్లను గ్రామ సభలో ప్రకటించాలని , అలాగే గ్రామసభలో దరఖాస్తుదారులందరూ వాటిని ఆమోదించిన తర్వాతనే షాపులను లబ్ధిదారులకు కేటాయించాలని, ఈ షాపుల విషయంలో ఎటువంటి దళారులు జోక్యం చేసుకోకుండా ఆదివాసి చట్టాలను అవహేళన చేయకుండా ఉండాలన్నారు. అలాగే ఈ చట్టాలను అతిక్రమించిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు, టూరిజం అధికారులకు నక్క సాయిబాబు విజ్ఞప్తి చేశారు.

# పింఛన్ల విషయంలో కొత్త రూల్ తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు



**పిడుగురాళ్ల, విశ్వం వాయిస్ న్యూస్ :**

తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థంగా మార్చేందుకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్ల పంపిణీలో అనుసరించాల్సిన నియమాలను మరింత కఠినతరం చేశారు. ఈ మార్పుల ద్వారా లబ్ధిదారులకు సరైన సమయంలో, వారి నివాసం వద్దే పింఛన్ అందేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకు కొన్ని చోట్ల సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లకుండా, ఒకే చోట కూర్చుని పింఛన్ పంపిణీ చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. కొంతమంది లబ్ధిదారులు ఇతర గ్రామాల్లో ఉంటూ అక్కడే పింఛన్ తీసుకుంటున్నారని గుర్తించారు. దీంతో ఇకపై ప్రతి లబ్ధిదారుడి ఇంటికే వెళ్లి పింఛన్ అందించాలని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో వాలంటీర్లు 50 ఇళ్ల పరిధిలో పింఛన్లను పంపిణీ చేసేవారు. అయితే ప్రస్తుతం, ముగ్గురు వాలంటీర్ల పరిధిలోని లబ్ధిదారులను ఒక క్లస్టర్‌గా చేసి, గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేస్తున్నారు. ప్రతి క్లస్టర్‌లో 60 నుంచి 120 మంది వరకు లబ్ధిదారులు ఉంటున్నారు. అయితే ఈ విధానం కొంత భారంగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వంతో పోలిస్తే మెరుగ్గా అమలవుతోందని అధికార వర్గాలు అంటున్నాయి. సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వం సర్వే చేయించింది. ఈ సర్వేలో లబ్ధిదారుల ఇంటి జియో కోఆర్డినేట్స్‌ను నమోదు చేసి, ఆ ఇంటికే వెళ్లి పింఛన్ అందించేలా యాప్‌లో మార్పులు చేశారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారుడి ఇంటి వద్ద కాకుండా మరోచోట పింఛన్ పంపిణీ చేస్తే, యాప్‌లో ఆ వివరాలు నమోదవుతాయి. అదే జరిగితే సంబంధిత ఉద్యోగి వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటివరకు తరచుగా వేరే చోట పింఛన్లు తీసుకుంటున్న వారి వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. అనారోగ్య సమస్యల వల్ల ఆసుపత్రుల్లో ఉన్నవారు, ఇతర ప్రాంతాల్లో చికిత్స పొందుతున్న వారు ముందుగా తమ వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. ఈ మార్గదర్శకాలు అమలులోకి వచ్చిన తర్వాత పింఛన్ల పంపిణీ మరింత క్రమబద్ధమైనదిగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# పోలీసులపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము



సిఐ వెంకట్రావు

**పిడుగురాళ్ల, విశ్వం వాయిస్ న్యూస్ :**

పిడుగురాళ్ల పట్టణ పోలీస్ స్టేషన్ నందు పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరావు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ అనుసారం ఈనెల 3, 4 వ తేదీల్లో జరిగిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక లేక వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి మురళీకృష్ణ తెలిపార ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరల రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 17,18 తారీకుల్లో జరగ బోవు వైస్ చైర్మన్ ఎన్నిక జరగబోతుందన్నారు. మొన్న జరిగిన వైస్ చైర్మన్ ఎన్నికలో కానీ రేపు జరగబోవు ఎన్నిక లో గాని ఏ మాత్రం పోలీసుల ప్రమేయంలేదన్నారు. 3 వ తేదీ 4 వ తేదీ కోరం లేక పోవటానికి పోలీసులు కౌన్సిలర్ కిడ్నాప్ చేశారనటం తగదన్నారు. రాజకీయ పరమైన విషయా లలో పోలీసుల జోక్యం ఉండబోదన్నారు. ఈ వైస్ చైర్మన్ కి సంబంధించి కౌన్సిల ర్లు కిడ్నాప్ అయ్యారని పోలీసులు బెదిరించారని మాకు ఒక ఫిర్యాదు కూడా రాలేదు అన్నారు. పిడుగురాళ్ల పోలీసులు 29 వ వార్డు కౌన్సిలర్ సైదావలి 14 వ వార్డు కౌన్సిలర్ బాలకాసి 23 వ వార్డు కౌన్సిలర్ భర్త శ్రీనివాస రావుని కిడ్నాప్ చేశారని తప్పుడు కథనాలను సోషల్ మీడియాలో కొంతమంది ప్రచురిస్తున్నారన్నారు. మరల ఈ కౌన్సిలర్లు మేం బాగానే ఉన్నాం వేరే పనుల నిమిత్తం పక్క ఊర్ల వెళ్ళామని ఈ కౌన్సిలర్లే మరలా వీడియోలు రిలీజ్ చేస్తున్నారన్నారు. కావాలని కొంత మంది పిడుగురాళ్ల పోలీసుల మీద మరియు వ్యక్తిగతంగా ఆరోపణలు చేయటం సబబు కాదన్నారు. రాజకీయ పరమైన విషయాల్లో పోలీసుల ప్రమే యం ఏమాత్రం ఉండ బోదని సోషల్ మీడియాలో ఇటువం టి పోస్టు పెడుతున్న వారిపై, మా పై అధికారులకు తెలిపి వారి ఆదేశాలనుసారం చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని పట్టణ సీఐ వెంకటరావు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు

# 286వ జయంతి వేడుకలు

- వేడుకలలో పాల్గొన్న భద్రాచలం ఆర్డిఓ దామోదర్ రావు
- సేవలాల్ మహారాజ్ ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలి
- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం





**ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** ఎందరో మహానీయులు పుట్టిన గడ్డ మన భారతదేశం అని దాంట్లో కారణజన్ముడు , బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడని , సేవాలాల్ మహారాజ్ అడుగుజాడలో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో శనివారం ఏర్పాటు చేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం బంజారా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా ఆర్డీవో దామోదర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆర్డీవో , ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి , భోగ్ బండారో , వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంత్ సేవాలాలును కొలుస్తారని , సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని , తల్లిదండ్రులను , మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవ జన్మ సార్థకత చేకూర్చుకోవాలని సూచించేవారని , ఒక సంఘ సంస్కర్త , ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు , బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు , జాతి ఉద్ధారకుడు, భారతదేశంలో 10 కోట్లకు పై చిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు. చత్రపతి శివాజీ , గురునానక్ , గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఏ విధంగా పాటుపడ్డారో , లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. అనంతరం గిరిజన సాంప్రదాయ నృత్యమైన బంజారా డాన్స్ ను, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలను వారు తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గన్య , దుమ్ముగూడెం తహసీల్దార్ మామిది అశోక్ , ఏటీడీఓ అశోక్ , సిసి రామ్ నాయక్, కల్లూరి వెంకటేశ్వర్లు, భద్రాచలం బంజారా సంఘ నాయకులు బాదావత్ బ్యాన్సీ లాల్ , వాంకుడో కృష్ణ నాయక్, గోవింద్, భూక్యా రంగా, భూక్యా బాల్య నాయక్, బాణోత హరీష్ చంద్ర నాయక్, బాణోత్ రాముడు, బోద వీరన్న, భూక్యా శ్వేత, భూక్యా రంజిత్, ఎల్ వెంకటేశ్వర్లు, భూక్యా వెంకటేశ్వర్లు, మలోత్ ఖీమా, భూక్యా సాయి కౌశిక్, దేవ, రవి, మోహన్ లాల్, తారా చంద్, నాగులు, బి.వీరన్న, బిచ్చ, తేజవత్ బాలు, సరియా, ప్రిన్సిపాల్ వీరు నాయక్, కోటేశ్, బానోత్ మధర్, బాదావత్ రాంబాబు, బానోత్ హర్జి నాయక్ , భూక్యా సింధు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 1076 కంటి ఆపరేషన్లు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

- కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు
- రక్తహీనత , సికిల్సెల్ ఎనిమియా , తలసేమియా నిర్మూలనకు చర్యలు
- భద్రాచలం ఐటిడిఏ పిఓ బి.రాహుల్





**ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , మారుతి నర్సింగ్ కాలేజ్ , లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ఏ , వాసవి అసోసియేషన్ యుఎస్ఎ వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో 2024 నవంబర్ 6 నుండి నేటి వరకు 100 రోజుల కార్యక్రమంలో మొత్తం 1920 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 1076 మందిని కేటరాక్ట్ (కంటి ఆపరేషన్)ల కొరకు ఎంపిక చేసి ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ లో ఆపరేషన్లు నిర్వహించేందుకు తరలించి, 26 బ్యాచ్‌లుగా దశల వారీగా కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. భద్రాచలం మారుతి నర్సింగ్ కళాశాలలో శనివారం జరిగిన కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని రోగులకు కళ్ళ అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలోని కంటి సమస్యలు ఉన్న వృద్ధులు, పేద గిరిజనులను గుర్తించి అంధత్వ నివారణ కొరకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. ముమ్మందు ఇటువంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం తప్పక అందిస్తానని తెలిపారు. ఉచిత మెగా కంటి శస్త్రచికిత్సా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ బి.రాహుల్ పాల్గొని మాట్లాడారు. అంధత్వ నివారణ కొరకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడి 1076 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించడం. అభినందనీయమని కొనియాడారు. తదుపరి కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థలకు , సిబ్బందికి మెమోంటోలు అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పుట్టుకతో వచ్చే రక్తహీనత, సికిల్సెల్ ఎనిమియా , తలసేమియా వ్యాధి ఎక్కువగా ఉందని , వాటిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఓ ప్రణాళిక చేపట్టి అన్ని గ్రామాలలో వ్యాధి సర్వే నిర్వహించి తగు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిసి పిఎస్పిడి కంపెనీ ప్రతినిధి చెంగల్ రావు , పాకాల దుర్గా ప్రసాద్ అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ , ప్రోగ్రాం చైర్మన్ డా.ఎస్.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ బి.రాహుల్ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వారికి ధన్యవాదాలు తెలిపారు. నేటి వరకు 1076 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశామని , 1400 మందిని కళ్ళజోళ్ల పంపిణీకి ఎంపిక చేయగా, నేటి వరకు 900 మందికి నేటి వరకు కంటి అద్దాలు ఉచితంగా అందజేశామని తెలిపారు. మిగిలిన 500 మందికి సైతం త్వరలోనే కళ్ళ అద్దాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్సిఎస్ రాష్ట్ర ఇ.సి. కమిటీ మెంబర్ ఇ.వి.శ్రీనివాసరావు, ఐటిడిఎ ఏపిఓ డేవిడ్ రాజ్ , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా.చైతన్య, లయన్ వై.సూర్యనారాయణ, లయన్ వి.కామేశ్వరరావు, తిప్పన సిద్దులు, జి.సంజీవరావు, లయన్ బండారు కృష్ణయ్య, సిహెచ్ రామలింగేశ్వరరావు , లయన్ బి.వెంకటరెడ్డి, లయన్ జి.ఎస్.శంకర్రావు, డా.భాను ప్రసాద్, చారుగుళ్ళ శ్రీనివాస్, ఎ.తిరుపతిరావు, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత విద్యను అభ్యసించి తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చండి

సాహితీ రెడ్డి సంస్థ చైర్మన్ అశోక్ రెడ్డి.



**దుంబ్రిగూడ, విశ్వం వాయిస్ న్యూస్ :** భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని బండి సాహితీ రెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థ ( గుంటూరు) చైర్మన్ బండి అశోక్ రెడ్డి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మన్య ప్రాంతాన్ని తిలకించేందుకు శుక్రవారం మండలాన్ని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులతో సందర్శించిన ఆయన మండల పరిధిలోగల పంతలచింత గ్రామంలోని పాఠశాలను సమీక్షించి ఆ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు విద్యా వినియోగ వస్తువులైన నోటు పుస్తకాలతో పాటు పెన్నులు పెన్సిళ్లను పంపిణీ చేసి సంస్థ సేవ ఉదారత భావాన్ని చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందిపుచుకున్న విద్యవినియోగ వస్తువులను విద్యాపరంగా ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించు కోవాలని ఆయన చెప్పారు. అలాగే అరకులోయ మండలం లోని బొందుగుడ లోని గిరిజనులకు చలి దుప్పట్లు పంపిణీ తో పాటు మాల గొంది లో మహిళ లకు చీరలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. సాహితీ రెడ్డి సంస్థ ప్రతినిధులు చేస్తున్న సేవా భావాలపై ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తారక రామ తేనె పరిశ్రమ అధినేత జి రామకృష్ణ, ఆ సంస్థ సభ్యులు డి రామారావు, బండి సుధావాణి, బి మల్లిక, వి పద్మావతి, అభిజిత్ విద్యార్థిని విద్యార్థులు, గిరిజను మహిళలు పాల్గొన్నారు.



# నేహా మాలిక్ పర్ఫెక్ట్ లుక్

తన బలమైన ఫ్యాషన్‌కు పేరు గాంచిన నేహా మాలిక్, ఉపయోగించని దృశ్యంతో మరోసారి తన అభిమానులను అబ్బురపరిచింది. గాంధీ ఫెర్ ఆ గియా మరియు పింకీ మోగే వాలీ 2లోని తన భాగాలకు ప్రసిద్ధి చెందిన నేహా తన ప్రదర్శనలు మరియు ఆమె డిజైన్ ఎంపిక లు రెండింటితో ప్రజల సమావేశాలను ఆకర్షించడం ద్వారా నిరంతరం షోస్టాపర్ గా నిలిచింది. ఆమె ప్రేమ మరియు అభిరుచి రెండింటినీ ఆకర్షించే ఎర్రటి దుస్తులతో తలలు తిప్పడం ద్వారా ఈ సందర్భాన్ని జరుపుకుంది. ఆత్మవిశ్వాసం మరియు గాంభీర్యాన్ని చాటింది. శృంగారాన్ని ఆవేశపూరిత తీవ్రతతో సంపూర్ణంగా మిళితం చేసింది. ప్రతిభావంతులైన బృందం యొక్క సృజనాత్మక ప్రయత్నాలతో జతచేయబడింది. షూట్ సోషల్ మీడియాను వెలిగించే అద్భుతమైన దృశ్యాలను ప్రసారం చేసింది. నేహా యొక్క లుక్ కేవలం ఫ్యాషన్ క్షణం మాత్రమే కాదు-ఇది అనేక రూపాల్లో ప్రేమ యొక్క అందాన్ని సూచిస్తుంది. ఆమె నిష్కళంకమైన శైలి మరియు ఉనికి ఆమెకు పెరుగుతున్న అభిమానుల సంఖ్యను ప్రేరేపిస్తూనే ఉంది, ధైర్యంగా, ఆకర్షణీయమైన స్వీయ భావనతో ఆమెకు ఫ్యాషన్ ఐకాన్‌గా పేరు తెచ్చుకుంది. నేహా యొక్క దయ, అభిరుచి ఫ్యాషన్ యొక్క అప్రయత్న సమ్మేళనం ప్రేమ అనేది కేవలం ఒక అనుభూతి కాదు- అది ఒక వ్యక్తీకరణ, స్త్రీ స్వయంగా అందంగా మూర్తీభవించిందని గుర్తు చేస్తుంది.

సినీ వాయిస్ CINEMA

# ధనుష్ డైరెక్షన్.. మేకర్స్ కాన్ఫిడెన్స్



ధనుష్ దర్శకత్వంలో తెరకెక్కిన 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' సినిమా ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంపై మంచి అంచనాలే ఉన్నాయి. ధనుష్ గతంలో పా పాండి, రాయన్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించగా, ఈసారి మరొక హార్ట్‌ఫుల్ లవ్ స్టోరీతో ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమయ్యాడు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో నటీనటులు, టీమ్ సభ్యులు సినిమాపై ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. తెలుగులో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్ టైన్‌మెంట్ విడుదల చేస్తున్న సందర్భంగా, మూవీ టీమ్ మీడియా ముందుకు వచ్చింది. ఇందులో ప్రధాన పాత్రధారులైన జాన్వీ నారంగ్, అనికా సురేంద్రన్, రబియా, వెంకటేష్ మీనన్, రమ్య రంగనాథన్, పవిష్ తదితరులు తమ అనుభవాలను వెల్లడించారు. ముఖ్యంగా, ధనుష్ తన హోమ్ బ్యానర్ వండర్‌బార్ ఫిల్మ్స్ ద్వారా నిర్మించిన ఈ సినిమా, ప్రేక్షకులకు మరో క్లాసిక్ లవ్ స్టోరీని అందించనుందని టీమ్ నమ్మకంగా చెబుతోంది. నటి జాన్వీ నారంగ్ మాట్లాడుతూ, ఈ సినిమా ద్వారా తనకు కొత్త అనుభవం లభించిందని, ధనుష్ గారికి తెలుగులో సినిమాను రిలీజ్ చేసే అవకాశం కల్పించినందుకు థాంక్స్ చెబుతూ, ఈ చిత్రం ఓ విభిన్నమైన ప్రేమకథగా అందరికీ నచ్చుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. అదే విధంగా, అనికా సురేంద్రన్, ఈ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమని, తెలుగు ప్రేక్షకులు ఈ కథను ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. రబియా ఈ చిత్రంతోనే తన సినీ ప్రస్థానం ప్రారంభించుకుంటోందని చెబుతూ, షూటింగ్ అనుభవాలను పంచుకుంది. కొత్తగా వస్తున్న నటి అయినా, సినిమా కథ తనను ఎంతో కనెక్ట్ చేసిందని, ప్రేక్షకులు కూడా అదే రీతిలో కనెక్ట్ అవుతారని తెలిపింది. మరోవైపు, వెంకటేష్ మీనన్, రమ్య రంగనాథన్ కూడా తమ అనుభవాలను వెల్లడిస్తూ, సినిమా కోసం ఎంతో కష్టపడ్డామని, ఇది ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తుందని చెబుతూ, ఫిబ్రవరి 21న థియేటర్లలో సినిమాను తప్పక చూడాలని విజ్ఞప్తి చేశారు.

## గోపీచంద్-సంకల్ప్‌లకు నిర్మాత సెట్ !



మ్యాచో స్టార్ గోపీచంద్‌తో ఘాజీ ఫేం సంకల్ప్‌రెడ్డి ఓ సినిమాకి చర్చలు జరుగుతున్నాయని ఇటీవల ప్రచారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. మళ్లీ గోపీ కోసం మాస్ డైరెక్టర్ సంపత్ నంది కూడా బరిలోకి దిగుతున్నాడని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో గోపీ ముందుగా ఎవరికి ఛాన్స్ ఇస్తాడు? అన్నది కూడా ఆసక్తికరంగా మారింది. అలాగే ఈ చిత్రాన్ని నిర్మించడానికి శ్రీనివాస్ చుట్టూరి ముందుకొస్తున్నట్లు తెలుస్తోంది. తన సిల్వర్ స్క్రీన్ సంస్థపై నిర్మించాలని ప్లాన్ చేస్తున్నాడుట. దీంతో దాదాపు ఈ ప్రాజెక్ట్ లాక్ అయ్యే దిశగానే అడుగులు పడుతున్నట్లు కనిపిస్తోంది.

క్రీడా వాయిస్

# 'విరాట్ కోహ్లీ జిందాబాద్'..

## కరాచీ స్టేడియంలో రచ్చ లేపిన పాకిస్థాన్ ఫ్యాన్స్



టీమిండియా స్టార్ బ్యాటర్, పరుగుల వీరుడు కింగ్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. దాయాది పాకిస్థాన్‌లోనూ అతడికి అభిమానులు ఉన్నారు. అక్కడి యువ క్రికెటర్లు కూడా కోహ్లీని ఆరాదిస్తుంటారు. అతడి నుంచి స్ఫూర్తి పొందుతుంటారు. అయితే తాజాగా మరోసారి ఈ విషయం నిరూపితమైంది. పాకిస్థాన్ లో విరాట్ అంటే అక్కడి యువతలో ఏ రేంజ్ లో అభిమానం ఉంటుందో తెలిసేలా ఓ వీడియో బయటకు వచ్చి తెగ చక్కర్లు కొడుతోంది. అందులో వందలాది మంది పాకిస్థానీ ఫ్యాన్స్ గుమిగూడి... విరాట్ కోహ్లీ జిందాబాద్ అంటూ ఛాంపియన్స్ ట్రోఫీ వేదిక దగ్గర హోరెత్తించారు! ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ వేదికగా మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 19 నుంచి మొదలు కానుంది. దీంతో ఈ మెగా ట్రోఫీ కోసం ఏర్పాట్లు చకచక సాగుతున్నాయి. ఈ ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్ లోని మూడు వేదికల్లో (టీమిండియా మ్యాచులు మినహా) నిర్వహించనున్నారు. లాహోర్, కరాచీ, రావల్పిండి వేదికగా మ్యాచులు జరగనున్నాయి. ఇప్పటికే ఈ స్టేడియాల రెనోవేషన్ పనులు కూడా దాదాపుగా అయిపోయాయి. కరాచీ స్టేడియంలో ట్రై సరీస్ ను కూడా నిర్వహించారు. అయితే తాజాగా కరాచీ స్టేడియంలో ఛాంపియన్స్ ట్రోఫీ ఓపెనింగ్ సెరమనీ నిర్వహించారు. ఈ వేడుకకు వేలాది మంది క్రికెట్ ఫ్యాన్స్ తరలివచ్చారు. స్టేడియం గేట్లు దూకి మరీ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే అక్కడి వచ్చిన వారిలో కోహ్లీ పాకిస్థానీ ఫ్యాన్స్ కూడా ఉన్నారని తెలుస్తోంది. అక్కడి వచ్చిన కొంతమంది యువత పాకిస్థాన్ లీగ్ లోని ఫ్రాంఛైజీలు, పాక్ క్రికెటర్ల పేర్లు కాకుండా.. కోహ్లీ నామస్మరణతో హోరెత్తించారు. ఐపీఎల్ లో విరాట్ ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్టు ఆర్సీబీ.. ఆర్సీబీ.. అంటూ రచ్చ లేపారు.

# రోహిత్ శర్మపై వేటు.. కెప్టెన్‌గా స్టార్ ప్లేయర్ !



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్ ముగిసిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం రోహిత్ శర్మ సిద్ధమయ్యాడు. ఈ టోర్నీ అనంతరం అతను అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ అనంతరమే రోహిత్ శర్మ భవితవ్యంపై క్లారిటీ ఉంది. ఒకవేళ రిటైర్మెంట్ ప్రకటించకపోయినా.. టెస్ట్ ఫార్మాట్‌కు రోహిత్ శర్మ దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాదిగా టెస్ట్‌ల్లో రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు. అటు కెప్టెన్‌గా.. ఇట్టు బ్యాటర్‌గా తేలిపోయాడు. ఎన్నడూ లేని విధంగా ఘోర పరాజ యాలను ఎదుర్కొన్నాడు. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా క్లీన్ స్వీప్ అయ్యింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై టీమిండియా వైట్ వాష్ అవ్వడం ఇదే తొలిసారి.అనంతరం బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కూడా టీమిండియా 1-3తో కోల్పోయింది. రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా సారథ్యంలో విజయం సాధించిన టీమిండియా.. ఆ తర్వాత ఘోర పరాజ యాలను చవిచూసింది. చివరకు రోహిత్ శర్మనే ఆఖరి టెస్ట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఈ ఘోర పరాజయాలతో టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను కూడా దక్కించుకోలేక పోయింది. గత 15 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ శర్మ 164 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. వరుసగా 6, 5, 23, 8, 2, 52, 0, 8, 18, 11, 3, 6, 10 పరుగులతో దారుణంగా విఫలమయ్యాడు. గతేడాది 14 టెస్ట్‌లు ఆడిన రోహిత్.. 24.76 సగటుతో 619 పరుగులు చేశాడు. ఇందులో రెండు శతకాలతో పాటు రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ పేలవ ప్రదర్శనతో రోహిత్ శర్మపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలనే డిమాండ్ వ్యక్తమైంది. ఈ విమర్శలకు రోహిత్ శర్మ తన ఆటతో బదులిచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో శతకంతో చెలరేగి ఫామ్‌లోకి వచ్చాడు. వన్డేల్లో రాణించినా.. టెస్ట్‌ల్లో రోహిత్ కెరీర్ ముగిసినట్లేననే ప్రచారం జరుగుతోంది.ఇంగ్లండ్ పర్యటనకు కెప్టెన్‌గా బుమ్రా.. ఈ ఏడాది జూన్ వరకు టీమిండియాకు టెస్ట్ సిరీస్‌లు లేవు. జూన్‌లో ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు రోహిత్ శర్మ దూరమవుతాడని ఓ వార్త సంస్థ పేర్కొంది. రోహిత్ శర్మ స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రాను కెప్టెన్‌గా ఎంపిక చేయాలని అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బుమ్రా వెన్ను నొప్పితో భారత జట్టుకు దూరమయ్యాడు. అతను తిరిగి ఐపీఎల్ 2025 సీజన్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బుమ్రా తన సారథ్య సామర్థ్యాన్ని చాటుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో రెండు టెస్ట్‌ల్లో జట్టును నడిపించి ఒక విజయాన్నందించాడు.

# నా వల్లే ఈ ఓటమి: పాకిస్థాన్ కెప్టెన్



రాంగ్ టైమ్‌లో తాను ఔటవ్వడంతోనే ఓటమిపాలయ్యామని పాకిస్థాన్ కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ అన్నాడు. తాను కాసేపు బ్యాటింగ్ చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయ పడ్డాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు సన్నాహకంగా జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ తేలిపోయింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసి విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.3 ఓవర్లలో 242 పరుగులకు కుప్పకూలింది. మహమ్మద్ రిజ్వాన్(76 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46), సల్మాన్ అఘా(65 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 45) టాప్ స్కోరర్లుగా నిలిచారు. న్యూజిలాండ్ బౌలర్లలో విల్ ఓ రూర్కీ(4/43) నాలుగు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించగా.. మైకేల్ బ్రేస్‌వెల్(2/38), మిచెల్ సాంట్నర్(2/20) రెండేసి వికెట్లు పడగొట్టారు. జాకోబ్ డఫ్ఫీ, నాథన్ స్మిత్ తలో వికెట్ తీసారు.అనంతరం న్యూజిలాండ్ 45.2 ఓవర్లలో 5 వికెట్లకు 243 పరుగులు చేసి గెలుపొందింది. డారిల్ మిచెల్(58 బంతుల్లో 6 ఫోర్లతో 57), టామ్ లాథమ్(64 బంతుల్లో 5 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీలతో రాణించగా.. డెవాన్ కాన్వే(74 బంతుల్లో 5 ఫోర్లతో 48) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మెగా టోర్నీకి ముందు తమ జట్టు ఫీల్డింగ్ మెరుగవ్వాల్సి ఉందని అభిప్రాయ పడ్డాడు. 'పిచ్ బ్యాటింగ్‌కు కష్టంగా మారుతుందని భావించే ముందుగా బ్యాటింగ్ చేశాం.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com